# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు






# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

Voice of the leader

నేను జైలులో లేను. మీ అందరి గుండెల్లో ఉన్నాను. ఉవ్వెత్తున ఎగసిపడుతున్న ప్రజాచైతన్యంలో ఉన్నాను. విధ్వంస పాలనని అంతం చేయాలనే మీ సంకల్పంలో ఉన్నాను. ప్రజలే నా కుటుంబం. జైలు గోడల మధ్య కూర్చుని ఆలోచిస్తూ ఉంటే 45 ఏళ్ల ప్రజాజీవితం నా కళ్ల ముందు కదలాడు తోంది. నా రాజకీయ ప్రస్థానమంతా తెలుగు ప్రజల అభివృద్ధి.. సంక్షేమమే లక్ష్యంగా సాగింది.

- నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER



పాక్‌పై ఆఫ్ఘనిస్తాన్ సంచలన విజయం, సెమీస్ అవకాశాలు సంక్లిష్టం 2

అనావృష్టికి అన్నయ్య సైకో జగన్: లోకేష్ 3

ప్రజలను కదిలించిన చంద్రబాబు లేఖ
కంగారు పడుతున్న జగన్ బృందం 4


## రాష్ట్రానికి పట్టిన తెగులు నివారణకు..

# తెలుగుదేశం, జనసేనల సమైక్య పోరాట రాగం

- రాజమహేంద్రవరంలో ఇరు పార్టీల చారిత్రక సమావేశం
- వంద రోజుల ఐక్య కార్యాచరణ ప్రణాళిక ప్రకటన
- చంద్రబాబు అక్రమ అరెస్టు, రాష్ట్ర శ్రేయస్సు, అన్ని వర్గాల అభివృద్ధిపై మూడు తీర్మానాలు
- ప్రజల ఉజ్వల భవిత, రాష్ట్ర అభివృద్ధి కోసమే పొత్తు
- వచ్చే ఎన్నికల తరువాత టీడీపీ-జనసేన ప్రభుత్వ ఏర్పాటు తథ్యం
- దాదాపు 3 గంటలు సాగిన ఐక్య కార్యాచరణ కమిటీ సమావేశం
- ఆత్మీయ వాతావరణంలో జరిగిన సమావేశం

2



## తెదేపా, జనసేనల పొత్తు చారిత్రాత్మకమన్న పవన్ కల్యాణ్

- రాష్ట్రంలో సుస్థిరత, ప్రజా సంక్షేమం, భద్రతల కోసమే పొత్తు
- ఇరు పార్టీల మధ్య ఎటువంటి గొడవలు రావు
- వైసీపీ చీడను వదిలించటానికి సంకీర్ణ ప్రభుత్వమే పరిష్కారం
- రాష్ట్రానికి మంచి రోజులు తెస్తామని హామీ ఇస్తున్నాం
- వైసిపి అనే వైరస్‌కు టీడీపీ - జనసేన పొత్తు సరైన వ్యాక్సిన్



2

## జనసేన పొత్తుతో రాష్ట్రానికి వెలుగులు తెస్తామన్న లోకేష్

- బడుగు, బలహీన వర్గాలపై దాడులు, ఇతర అరాచకాలు దారుణం
- ఏం తప్పు చేశారని చంద్రబాబును అరెస్టు చేశారు
- రెండు లక్షలకు పైగా ఉద్యోగాల హామీ ఏమైంది?
- అభివృద్ధి ఆధారిత సంక్షేమాన్ని పకడ్బందీగా అమలు చేస్తాం
- ప్రశ్నించేవాళ్లపై ప్రజాస్వామ్యంలో దాడులెలా చేస్తారు?
- పొత్తుకు సంబంధించి ఇబ్బందులు ఏర్పడితే చర్చించి పరిష్కరించుకుంటాం

4



## మనం చేద్దాం.. జగనాసుర దహనం!

చంద్రబాబు అక్రమ అరెస్టుపై టీడీపీ నిరసన విజయవంతం • రాజమహేంద్రవరంలో పాల్గొన్న లోకేష్, అచ్చెన్నాయుడు



6



## మంగళగిరి అన్న క్యాంటీన్‌కు 500 రోజులు!

3

## ఏపీ హేట్స్ జగన్.. ఎందుకంటే..!

9,10

## రాష్ట్రానికి పట్టిన తెగులు నివారణకు..

# తెలుగుదేశం, జనసేనల సమైక్య పోరాట రాగం

- రాజమహేంద్రవరంలో ఇరు పార్టీల చారిత్రక సమావేశం
- వంద రోజుల ఐక్య కార్యాచరణ ప్రణాళిక ప్రకటన
- చంద్రబాబు అక్రమ అరెస్టు, రాష్ట్ర శ్రేయస్సు, అన్ని వర్గాల అభివృద్ధిపై మూడు తీర్మానాలు
- ప్రజల ఉజ్వల భవిత, రాష్ట్ర అభివృద్ధి కోసమే పొత్తు
- వచ్చే ఎన్నికల తరువాత టీడీపీ-జనసేన ప్రభుత్వ ఏర్పాటు తథ్యం
- దాదాపు 3 గంటలు సాగిన ఐక్య కార్యాచరణ కమిటి సమావేశం
- ఆత్మీయ వాతావరణంలో జరిగిన సమావేశం



నాలుగున్నరేళ్ల ప్రజా వ్యతిరేక, విధ్వంసక, అరాచక పాలనతో నవ్యాంధ్రను ఛిన్నాభిన్నం చేసిన జగన్ రెడ్డి ప్రభుత్వానికి నిన్న తెలుగుదేశం,జనసేన పార్టీలు ఫైనల్ కౌంట్ డౌన్‌ను స్టార్ట్ చేశాయి. రాజమహేంద్రవరంలో మూడు గంటల పాటు నిర్వహించిన 'సంయుక్త కార్యాచరణ కమిటీ' (జాయింట్ యాక్షన్ కమిటి) సమావేశం అనంతరం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, జనసేన అధినేత పవన కల్యాణ్ పాత్రికేయులతో మాట్లాడుతూ.. ఇరుపార్టీల పొత్తు ఆవశ్యకతను,రానున్న వంద రోజుల్లో సంయుక్తంగా చేపట్టే కార్యాచరణ ప్రణాళికను వివరించారు. దీంతో వైసీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఇరు పార్టీలు కలిసి చేపట్టే పోరాటానికి క్షేత్రస్థాయిలో నాంది పలికారు.

విజయదశమి నాడు జరిగిన ఈ చారిత్రాత్మక సమావేశంలో లోకేష్, పవన్ కల్యాణ్‌తో పాటు రెండు పార్టీల నుంచి అరుగురు చొప్పున నాయకులు పాల్గొని పలు విషయాలపై సుదీర్ఘంగా చర్చించారు. జగన్‌రెడ్డి నిర్వాకాలతో రాష్ట్రానికి పట్టిన తెగులును నివారించడానికి, అంధకారాన్ని తొలగించడానికి ఇరు పార్టీలమధ్య పొత్తు అనివార్యమని ఇద్దరు నాయకులు స్పష్టం చేశారు.

సమావేశం అనంతరం ఇరువురు నాయకులు పత్రికలవారితో మాట్లాడుతూ.. రాష్ట్రంలో నెలకొన్న దారుణ పరిస్థితులను సోదాహరణంగా వివరించారు. తమ అభిప్రాయాలను వెల్లడించిన తరువాత పవన్ కల్యాణ్ సూచన మేరకు, నారా లోకేష్ మొదటి దశలో రానున్న వంద రోజుల్లో రెండు పార్టీలు కలిసి చేపట్టే కార్యక్రమాలను వివరించారు.

**కార్యక్రమాల వివరాలు :**

1. ఈనెల 29, 30, 31 తేదీల్లో తెదేపా, జనసేనల జిల్లాస్థాయి నేతల సమావేశాలు. ఈ సమావేశాల్లో రాష్ట్రంలోని పరిస్థితులపై విస్తృతంగా చర్చించి ఇరు పార్టీల మధ్య సమన్వయంతో చేపట్టే కార్యక్రమాలను రూపొందిస్తారు.
2. నవంబర్ 31 నుంచి ఉమ్మడి మేనిఫెస్టోపై ఇంటింటికి తిరిగి ప్రచారం
3. ఇరు పార్టీల నాయకులు క్షేత్రస్థాయిలో పర్యటించి నీటి ఎద్దడితోపాటు ఇతర కారణాల వలన రైతాంగం నష్టపోతున్న పరిస్థితులను పరిశీలించి నివేదికలు అందజేస్తారు. ఈ నివేదికల ఆధారంగా తదుపరి కార్యక్రమాలను రూపొందిస్తారు.

**జాయింట్ యాక్షన్ కమిటి ఆమోదించిన తీర్మానాలు :**

1. తెదేపా అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు పట్ల నిరసన, ఖండన.
2. అరాచక పాలన నుండి రాష్ట్ర ప్రజలను కాపాడేందుకు పొత్తు.
3. అన్ని వర్గాలను అభివృద్ధి మార్గంలో నడిపించటం.

నిన్న జరిగిన సమావేశంలో నారా లోకేష్, పవన్ కల్యాణ్ లతోపాటు రెండు పార్టీల నుండి మరో 12 మంది నాయకులు పాల్గొన్నారు. తెదేపా నాయకులు - కింజరాపు అచ్చెన్నాయుడు, యనమల రామకృష్ణుడు, పితాని సత్యనారాయణ, పయ్యావుల కేశవ్, నిమ్మల రామానాయుడు, తంగిరాల సౌమ్య. జనసేన తరపున నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్, బొమ్మిడి నాయకర్, పాలవలస యశస్వీ, మహేందర్‌రెడ్డి, కొటికలపూడి గోవిందరావు సమావేశంలో పాల్గొన్నారు.

నిన్నటి సమావేశం స్నేహపూర్వక, ఆత్మీయ వాతావరణంలో జరిగిందని కొందరు నాయకులు తెలిపారు. పవన్ కల్యాణ్, లోకేష్‌లు తమ పార్టీలకు చెందిన ఇతర నాయకులను ఒకరికొకరు పరిచయం చేశారు. సమావేశానికి ముందు లోకేష్ జైల్లో ఉన్న చంద్రబాబుతో అరగంటపాటు సమావేశమై, తరువాత పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడుతో విడివిడిగా చర్చించారు. నిన్నటి సమావేశం జరిగిన తీరు, రెండు పార్టీల నాయకుల మధ్య నెలకొన్న సామరస్య వాతావరణం ఇరు పార్టీల శ్రేణులకు సరైన సందేశాన్ని అందిస్తుందని నాయకులు అభిప్రాయపడ్డారు.

తెదేపా, జనసేనల మధ్య ఎన్నికల పొత్తు గురించి కొన్ని నెలలుగా ప్రజా క్షేత్రంలో చర్చ జరుగుతున్న నేపథ్యంలో.. చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసిన నాలుగు రోజుల తరువాత జనసేన అధినేత చంద్రబాబును జైలులో ములాఖత్ లో కలిసి గత నెల 14న నారా లోకేష్ సమక్షంలో ఇరు పార్టీ ల మధ్య పొత్తుల గురించి మొదటిసారిగా అధికార ప్రకటన చేశారు. అదేరోజున ఈ పొత్తు ఆవశ్యకత గురించి లోకేష్ వివరించారు.

# తెదేపా, జనసేనల పొత్తు చారిత్రాత్మకమన్న పవన్ కల్యాణ్

జగన్ దుర్మార్గపు పాలనతో రాష్ట్రానికి పట్టిన చీడను వదిలించటానికి జనసేన, తెలుగుదేశం పార్టీల పొత్తుఅనివార్యమని,ఈమేరకు తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమైనదని జనసేన అధినేత పవన్ కల్యాణ్ స్పష్టంచేశారు. నిన్న జరిగిన ఐక్య కార్యాచరణ కమిటీసమావేశం అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో నెలకొన్న దుస్థితిని,దాని పరిష్కారమార్గాలను వివరించారు. రాష్ట్రానికి పట్టిన వైసిపి అనే వైరస్‌కు జనసేన-టిడిపి కలయిక సరైన వ్యాక్సిన్ అని పవన్ అన్నారు. చంద్రబాబుతోపాటు ఇతర ప్రతిపక్ష నాయ కులను జగన్‌రెడ్డి ప్రభుత్వం వేధిస్తున్న వైనాన్ని, ప్రజలను భయభ్రాంతులను చేస్తున్న వికృత వైఖరిని, పొత్తు ప్రధాన లక్ష్యాలను పవన్ కల్యాణ్ వివరించారు. పలురోజుల క్రితం చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసిన ఘటనను, రాష్ట్రంలోకి తనను రాకుండా అడ్డుకున్న తీరును, జగన్‌రెడ్డిపాలసీ టెర్రరిజాన్ని, విజయనగరంలో బీజేపీ కార్యకర్తను పొడిచి ప్రేగులు తోడిన దుష్ట చర్యలను వివరిస్తూ పవన్ కల్యాణ్ రాష్ట్రంలో నెల కొన్న అరాచకతను సోదాహరణంగా తెలిపారు.

తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు అరెస్టుతో మొదలై చంద్రబాబును వేధింపులకు గురిచేసేదాక జగన్‌రెడ్డి ప్రభుత్వం చేసిన కిరాతకపు చర్యలను వివరిస్తూ రాష్ట్రంలో నెలకొన్న అస్థిరత,అభద్రతలను తొలగించి సుస్థిరత, భద్రతకు ఇవ్వాల్సిన ఆవశ్యకతను పవన్ కల్యాణ్ నొక్కి వక్కాణించారు. 2014లో జనసేన ఏర్పాటైనప్పటినుంచి దేశ సంరక్షణతో పాటు, తెలుగు ప్రజల సఖ్యత, అభివృద్ధి ముఖ్య లక్ష్యాలుగా పని చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

**విజనరీ నాయకత్వానికి మద్దతు**

ఉమ్మడి రాష్ట్ర విభజనతో ఏర్పాటైన నవ్యాంధ్రకు ఒక విజన్(దార్శనికత) కలిగిన నాయకుడి అవసరం కొత్తరాష్ట్రానికి ఉన్నందున 2014ఎన్నికల్లో చంద్రబాబుకు మద్దతుగా నిలబడ్డానని పవన్ కల్యాణ్ వివరించారు.అదే పరిస్థితి నేడు ఉందని ఆయన తెలిపారు. వైసీపీకి, జగన్‌రెడ్డికి తాము వ్యతిరేకం కాదని.. కేవలం నేడు రాష్ట్రంలో జరుగుతున్న దాడులకు, దోపిడీకి మాత్రమే తాము వ్యతిరేకమని పవన్‌కల్యాణ్ స్పష్టం చేశారు.

మద్యాన్ని నిషేధిస్తామని ఆనాడు హామీ ఇచ్చి ప్రజల నాడీవ్యవస్థను దెబ్బతీసే మద్యాన్ని అమ్ముతూ రూ.34వేల కోట్లు మద్యం అమ్మకాల్లో దోపిడీ చేశారని.. అదే రీతిన ఇసుక దోపిడి జరుగుతోందని పవన్ కల్యాణ్ మండిపడ్డారు. వీటిని అడ్డుకోవడానికే, ఎన్డీఏలో ఉంటూ కూడా రాష్ట్ర భవిష్యత్తు, ప్రజల భద్రతకోసం రాజ మహేంద్రవరంలోనే తాముచారిత్రాత్మకమైన ప్రకటన చేశామని పవన్ కల్యాణ్ వివరించారు.

ఆదికవి నన్నయ్య, సంఘ సంస్కర్త కందుకూరు వీరేశలింగం పంతులు పుట్టిన గడ్డ, 73 ఏళ్ల వయసులో సీనియర్ నాయకుడు చంద్రబాబును జైల్లో నిర్బంధంచేసిన రాజ మహేంద్రవరంలోనే ఇరు పార్టీల సమన్వయ సమావేశం జరగటం ఎంతో ప్రాధాన్యత కలిగిన అంశమని పవన్ అన్నారు. బాపట్ల జిల్లాలో ఒక 14ఏళ్ల యువకుడిని పెట్రోల్ పోసి తగులబెట్టిన వ్యక్తికి బెయిలు వచ్చినా.. చంద్రబాబుకు బెయిల్ రాకుండా అడ్డుకోవడం అన్యాయమని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. ఈ దారుణాలకు వైసీపీ పోవటమే విరుగుడు అని,జనసేన-తెదేపాల ప్రభుత్వ ఏర్పాటు అనివార్యమని పవన్ స్పష్టం చేశారు.

ప్రజల భవిష్యత్తుకు భరోసా ఇవ్వటానికి, జైలులో ఉన్న చంద్రబాబుకు మద్దతుగా నిలబడటానికి, టీడీపీ శ్రేణులకు తోడుగా ఉండటానికి.. ఈ మేరకు సందేశాన్ని ఇవ్వటానికి రాజ మహేంద్రవరంలో సమావేశాన్ని నిర్వహించినట్లు పవన్ కల్యాణ్ వివరించారు.

నిన్నటి సమావేశంలో చర్చించిన అంశాలను తెలుపుతూ.. ఉమ్మడి కనీస ప్రణాళిక(కామన్ మినిమమ్ ప్రోగ్రామ్) ఎలా ఉండాలి, వైసీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎలా ఉద్యమించాలి, ఎలా ముందుకు సాగాలి, ఇరు పార్టీల నాయకులు,కార్యకర్తలు ఎలా కలిసి పనిచేయాలి అన్న విషయాలను చర్చించామని పవన్ కల్యాణ్ తెలిపారు. యనమల రామకృష్ణుడు, నాదెండ్ల మనోహర్ వివిధ అంశాలను లోతుగా విశ్లేషించారని ఆయన తెలిపారు. సుస్థిర పాలనను అందించడంతో పాటు యువత, మహిళలు, రైతుల శ్రేయస్సుకు చేపట్టాల్సిన కార్యక్రమాలను తెదేపా నేత నారా లోకేష్ వివరించినట్లు.. అందులో తమ పార్టీ ఆలోచనలు కూడా ప్రతిబింబించినట్లు పవన్ కల్యాణ్ వెల్లడించారు.

సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు దేశాక ఇరు పార్టీల మొదటి సమావేశం మరలా రాజమండ్రిలోనే నిర్వహిస్తామని ఆయన అన్నారు. అనంతరం పొత్తు గురించి ఒక విలేఖరి సంధించిన ప్రశ్నకు స్పందిస్తూ.. ఇరు పార్టీల మధ్య ఎటువంటి గొడవలు రావని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ఉన్నతాశయాలతో ఏర్పడిన పొత్తు కనుక అటువంటి సమస్య ఉండబోదన్నారు.

## చెడుపై మంచి సాధించబోయే గెలుపునకు సంకేతం విజయదశమి: లోకేష్

అమరావతి: చెడుపై మంచి సాధించబోయే విజయానికి సంకేతం విజయదశమి సంబరమని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, నారా లోకేష్ అన్నారు. చెడుకి పోయేకాలం దగ్గర పడటం దసరా సందేశం.. ప్రజల్ని అష్టకష్టాలు పెడుతోన్న జగనాసురుడి పాలన అంతమే పంతంగా అంతా కలిసి పోరాడదాం.. అదే మన రాష్ట్రానికి అసలు సిసలు విజయం తెచ్చే విజయదశమి అన్నారు. రాష్ట్ర ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు తెలిపారు.

## పాక్‌పై ఆఫ్ఘనిస్తాన్ సంచలన విజయం, సెమీస్ అవకాశాలు సంక్లిష్టం

చెన్నై: ప్రపంచకప్ క్రికెట్ 2023లో అఫ్ఘనిస్తాన్ మరో సంచలన విజయం నమోదు చేసింది. ఇప్పటికే డిఫెండింగ్ ఛాంపియన్ ఇంగ్లాండ్‌కు షాక్ ఇచ్చిన ఆ జట్టు పాకిస్తాను దెబ్బతీసింది. సోమవారం చెన్నైలో జరిగిన మ్యాచ్‌లో పాక్‌పై ఎనిమిది వికెట్ల తేడాతో సంచలన విజయం సాధించింది. మొదట టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న పాకిస్తాన్ నిర్దేత 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 282 పరుగులు చేసింది. ఈ భారీ లక్ష్యాన్ని అఫ్ఘనిస్తాన్ రెండు వికెట్లు మాత్రమే కోల్పోయి ఒక ఓవర్ మిగిలి ఉండగానే గెలిచింది. పాకిస్తాన్‌కి ఇది వరుసగా మూడో ఓటమి. ఇప్పటికే ఐదు మ్యాచ్‌లు ఆడిన పాకిస్తాన్‌కు సెమీస్‌కు చేరే అవకాశాలు సంక్లిష్టమయ్యాయి. ఇక ఆడాల్సిన నాలుగు మ్యాచ్‌ల్లో గెలిస్తేనే పాక్ గ్రూప్ 4కు చేరుకుంటుంది. ప్రస్తుతానికి పాయింట్ల పట్టికలో ఐదు మ్యాచ్‌లు ఆడి 4పాయింట్లతో ఐదో స్థానంలో ఉంది. అఫ్ఘన్ బ్యాటర్లలో ఓపెనర్లు రహ్మనుల్లా గుర్బాజ్ 53 బంతుల్లో 65 పరుగులు, ఇబ్రహీం జాద్రన్ 87 బంతుల్లో 74 పరుగులు చేసి విజయానికి పునాది వేశారు. ఆ తర్వాత రహ్మత్ షా 84 బంతుల్లో 77, హస్మతుల్లా షాహిది 45 బంతుల్లో 48 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచారు. పాక్ బ్యాటర్లలో కెప్టెన్ బాబర్ అజామ్ 92 బంతుల్లో 74, ఓపెన్ అబ్దుల్లా షఫీక్ 78 బంతుల్లో 58 పరుగులు చేసి రాణించారు. ఆ తర్వాత ముగ్గురు బ్యాటర్లు సౌద్ షకీల్, ఇమామ్ ఉల్ హక్, మహ్మద్ రిజ్వాన్ తక్కువ పరుగులకే అవుట్ కాగా చివర్లో ఇఫ్తికర్ అహ్మద్ 27 బంతుల్లో 40 పరుగులు, షాదాబ్ ఖాన్ 38 బంతుల్లో 40 పరుగులు చేయడంతో పాక్ స్కోర్ ఏడు వికెట్ల నష్టానికి 282 పరుగులకు చేరింది. అఫ్గాన్ బౌలర్లలో నూర్ అహ్మద్ 3, నవీనుల్ హక్ 2, అజ్మతుల్లా ఒమర్ జాయ్, మహ్మద్ నబీకి ఒక్కొ వికెట్ దక్కింది.

## ఓటర్ల జాబితా సవరణలో జోక్యం

**నలుగురు పోలీసు అధికారులపై చర్యలు**

బాపట్ల : ఓటర్ల జాబితా సవరణలో జోక్యం చేసుకున్నారన్న కారణంతో బాపట్ల జిల్లా పర్చూరు నియోజకవర్గంలో నలుగురు పోలీసు అధికారులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకున్నారు. ఎన్నికల అధికారుల నుంచి ఫారమ్ 7 సమాచారం తీసుకున్నందుకు వీరిపై చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోంది. మార్టూరు సీఐ ఫిరోజ్, పర్చూరు ఎస్ఐ రెంచు ప్రసాద్, మార్టూరు ఎస్ఐ కమలాకర్‌ను వీఆర్ కు పంపుతూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో యద్దనపూడిలో పనిచేసిన ఎస్ఐ అనోక్ ఇప్పటికే వీఆర్‌లో ఉండగా.. ఆయన పేరు కూడా ఈ కేసులో ఉంది.

ట్విట్టర్‌లో దేశవ్యాప్తంగా టాప్ ప్లేస్‌లో ట్రెండ్ అయిన

# జగనాసుర దహనం




టీడీపీ అధినేత చంద్రబాబు అక్రమ అరెస్ట్‌కి నిరసనగా మనం చేద్దాం జగనాసుర దహనం అంటూ నారా లోకేష్ పిలుపు మేర తెలుగు ప్రజలు చేస్తున్న వినూత్న కార్యక్రమానికి మద్దతుగా ట్విట్టర్ వేదికగా జగనాసుర దహనం ఇన్‌ఏపీ అనే యాష్ టాగ్‌తో వేల సంఖ్యలో నెటిజన్లు ట్వీట్ చేశారు. ఇది దేశవ్యాప్తంగా మొదటి స్థానంలో ట్రెండ్ అయింది. చంద్రబాబు అక్రమ అరెస్ట్ తీవ్రంగా ఖండిస్తూ తెలుగు ప్రజలు నిరసన తెలియజేశారు.

# అనావృష్టికి అన్నయ్య సైకో జగన్: లోకేష్

### సాగునీటి కోసం రైతుల గగ్గోలు.. ఇసుక, లిక్కర్ లెక్కలు వేసుకుంటూ నీరో చక్రవర్తిలా జగన్

అమరావతి: సైకో జగన్ అనావృష్టికి అన్నయ్య.. చూపు పడితే పచ్చని పంట పొలాలు ఎండిపోతాయి.. అడుగుపెడితే నిండుగా ఉన్న డ్యాముల గేట్లు కొట్టుకుపోయి ఖాళీ అయిపోతాయి.. ఒక్క ముక్కలో చెప్పాలంటే కరువుకి బ్రాండ్ అంబాసిడర్.. దరిద్రానికి కేరాఫ్ అడ్రస్ సైకో జగన్ అని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ విమర్శించారు. వందేళ్ల చరిత్రలో అతి తక్కువ వర్షపాతం నమోదై రాష్ట్రంలో కరువు విలయతాండవం చేస్తోంది.. సాగునీరో జగన్ మహాప్రభో అని రైతులు గగ్గోలు పెడుతుంటే, తాడేపల్లి కొంపలో నీరో చక్రవర్తిలాగా ఇసుక, లిక్కర్ లెక్కలు వేసుకుంటూ, రాజకీయ కక్ష సాధింపుల్లో మునిగితేలుతున్నాడని సోమవారం ఒక ప్రకటనలో లోకేష్ దుయ్యబట్టారు. ఒక్క చాన్స్ ఇచ్చిన ఖర్మానికి వరి వేసిన రైతుకి ఉరి, పంటలు వేసిన అన్నదాతలకి మిగిలింది గుండె మంటలు. కృష్ణా పశ్చిమ డెల్టాలో ఎండిన పంట చూసి ఆందోళనతో చేలోనే ఉరి వేసుకుంటామంటోన్న రైతుల గోడు వినపడదా! కర్నూలు జిల్లా ఉరుకుంద వద్ద సాగునీటి కోసం అధికారుల కాళ్లపై పడిన రైతులు ఆందోళన పట్టదా! శ్రీకాకుళం జిల్లా గార మండలంలో వర్షాభావ పరిస్థితులు, తెగుళ్లతో ఎండిన వరి పంటకి నిప్పు పెట్టిన రైతన్నల ఆగ్రహ జ్వాలలు కనపడవా.. తాడేపల్లి నీరో చక్రవర్తికి అని లోకేష్ మండిపడ్డారు. సాగునీటి కష్టాలపై పత్రికల్లో వచ్చిన వార్తలను లోకేష్ తన ప్రకటనకు జత చేశారు.

# మంగళగిరి అన్న క్యాంటీన్‌కు 500 రోజులు!




మంగళగిరి: పేదవాడికి పట్టెడన్నం పెట్టాలన్న ఆశయంతో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సహకారంతో ప్రారంభించిన మంగళగిరి పట్టణంలోని అన్న క్యాంటీన్‌కు సోమవారంతో 500 రోజులు పూర్తయ్యాయి. అధికార వైసీపీ ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి ఎన్నో అవరోధాలు, అడ్డంకులు సృష్టించినా అక్రమ కేసులు బనాయించినా మంగళగిరి అన్న కాంటీన్ గత 500 రోజులుగా ప్రజలకు ఒకపూట భోజనం పెట్టి వారి ఆకలి తీరుస్తోంది. ప్రతి పేదవాడికి కడుపునిండా భోజనం అందించి నారా లోకేష్ పేదల పాలిట అన్నదాతగా దీవెనలు అందుకుంటున్నారు. పేదల ఆకలి తీర్చే అన్న కాంటీన్‌పై జగన్ జేసీబీలు దాడి చేసి దుర్మార్గంగా కూల్చిన చోటే... నారా లోకేష్ సంకల్పంతో ఏర్పాటైన కొత్త క్యాంటీన్ గత 500 రోజులుగా పేదల ఆకలి తీరుస్తోంది. నారా లోకేష్ సంకల్పానికి ప్రజలు సలాం అంటున్నారు.

### ప్రజల ఆకలి తీర్చిన అందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు: లోకేష్

మంగళగిరి: టీడీపీ హయాంలో ఆకలి తీర్చిన అన్న క్యాంటీన్లను జగనాసురుడనే పెత్తందారుడు మూసేసి పేదల ఉసురు పోసుకున్నాడని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, నారా లోకేష్ విమర్శించారు. అందువల్ల నిరుపేదల ఆకలి బాధ తీర్చేందుకు తన సొంత నిధులతో మంగళగిరి నియోజకవర్గ కేంద్రంలో అన్న క్యాంటీన్ ఆరంభించానని చెప్పారు. దీనికి సైతం పిచ్చి జగన్ సైకో సైన్యం నానా అడ్డంకులు సృష్టించారు. అయినా మన సంకల్పం ముందు సైకోలు ఓడిపోయారు. సోమవారంతో మంగళగిరి అన్న క్యాంటీన్ 500 రోజులు పూర్తి చేసుకుంది. ఏడాదిన్నర కాలంలో లక్షలాది మంది ఆకలి తీర్చిన అన్న క్యాంటీన్ నిర్వహణకి విరాళాలు ఇచ్చిన దాతలు, బాధ్యతలు చూస్తోన్న వలంటీర్లు, సహకరిస్తున్న టీడీపీ నేతలు, కార్యకర్తలు, ప్రజలకు పేరుపేరునా ఒక ప్రకటనలో లోకేష్ కృతజ్ఞతలు తెలుపుతున్నాను.




# పెరిగిన ధరలు, విద్యుత్ చార్జీల పెంపుపైనా పోరాడండి

### లోకేష్‌కు చంద్రబాబు సూచన

రాజమహేంద్రవరం: తెదేపా అధినేత చంద్రబాబుతో ఆయన తనయుడు నారా లోకేష్, కోడలు బ్రాహ్మణి, పార్టీ నాయకుడు మంతెన సత్యనారాయణ రాజు సోమవారం రాజమహేంద్రవరం కేంద్రగారాగారంలో ములాఖత్ అయ్యారు. ఈ సందర్భంగా వివిధ అంశాలను చంద్రబాబు దృష్టికి నారా లోకేష్ తీసుకెళ్లారు. ప్రధానంగా జనసేనతో నిర్వహించనున్న సమన్వయ కమిటీ సమావేశం...అందులో ఏయే అంశాలను చర్చిస్తున్నామనే విషయాలను చంద్రబాబుకు ఆయన వివరించారు. కరవు, కృష్ణా జలాల పంపిణీ పునఃసమీక్షతో పాటు వివిధ ప్రజా సమస్యలపై చర్చిస్తున్నట్లు లోకేష్ తెలిపారు. నిత్యావసర ధరలు, విద్యుత్ ఛార్జీల పెంపు వంటి అంశాలపైనా దృష్టి సారించాలని లోకేష్‌కు తెదేపా అధినేత సూచించారు. క్షేత్రస్థాయి వరకు తెదేపా-జనసేన కమిటీల ఏర్పాటుపైనా చర్చించారు. దసరా సందర్భంగా రాసిన లేఖ అంశాన్ని కూడా వైకాపా రాజకీయం చేస్తోందనే విషయాన్ని చంద్రబాబు దృష్టికి లోకేష్ తీసుకెళ్లారు. ములాఖత్ అనంతరం ముఖ్యనేతలతో లోకేష్ సమావేశమయ్యారు. జనసేనతో సమన్వయ కమిటీ సమావేశం జరగనున్న నేపథ్యంలో సీనియర్ నేతలతో ఆయన సంప్రదింపులు జరుపుతున్నారు.

### చంద్రబాబు కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారు: చినరాజప్ప



జగన్ అరాచక పాలన అంతమే లక్ష్యంగా తెదేపా, జనసేన ఉమ్మడిగా పోరాడతాయని మాజీ మంత్రి, తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి నిమ్మకాయల చినరాజప్ప తెలిపారు. రాజమహేంద్రవరం జైలు వద్ద మీడియాతో ఆయన మాట్లాడారు. చంద్రబాబు ఎప్పుడొస్తారని ప్రజలంతా ఎదురుచూస్తున్నారన్నారు. చంద్రబాబు ధైర్యంగా ఉన్నారని... న్యాయపోరాటంలో తెదేపా విజయం సాధిస్తుందని చెప్పారు.

## జగన్ జమానాలో లేఖ రాయటం కూడా దేశ ద్రోహమా: నారా లోకేష్

రాజమహేంద్రవరం: జగన్ జమానాలో లేఖ రాయడం కూడా దేశ ద్రోహమా అని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మండిపడ్డారు. నిబంధనలకు విరుద్ధంగా పెన్ కెమెరాతో వీడియోలు తీసి ఇచ్చినప్పుడు అధికారులకు జైలు నిబంధనలు గుర్తుకు రాలేదా? టీడీపీ అధినేత చంద్రబాబుని చెయ్యని తప్పుకి 44 రోజులుగా జైలులో బంధించారు. ములాఖత్ లో భాగంగా ఆయన ప్రజలతో చెప్పాలి అనుకున్న అంశాలు అన్నీ మాతో పంచుకున్నారు. తాడేపల్లి ప్యాలెస్ ఆదేశాలకు భయపడి లేఖ రాయడం కూడా నేరం అన్నట్టు పోలీసులు పత్రికా ప్రకటన విడుదల చేయడం రాష్ట్రంలో ఎమర్జెన్సీ పరిస్థితులను తలపిస్తోంది. నాలుగు గోడల మధ్య నిర్బంధించినా జగన్ కి కక్ష తీరలేదు. ఆఖరికి ఆయనకు లేఖ రాసే హక్కు కూడా లేదంటూ వేధిస్తున్నారని లోకేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు.



## రిక్షా పథకం

"తొక్కేవానికే రిక్షా" పథకం ప్రవేశపెట్టిన అన్న ఎన్.టి.ఆర్.

– టి.డి.జనార్థన్

మన చంద్రన్న
అభివృద్ధి, సంక్షేమ విజనరీ

సున్నా వడ్డీ రుణాలు
రైతుల రుణ భారాన్ని తగ్గించడం కోసం లక్ష రూపాయల వరకు సున్నా వడ్డీ, రూ.1 లక్ష నుండి రూ.3 లక్షల వరకు పావలా వడ్డీకి రుణాలు అందించి ఇచ్చినమాట నిలబెట్టుకున్నారు మన చంద్రన్న




యువతకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి పులివెందుల పులకేశి?
232
99% హామీల అమలు అంటే ఇదేనా?




నేడు
ప్రభుత్వ కాంట్రాక్టులు 50% యువతకు ఇస్తామని చెప్పి అన్ని పనులు, పదవులు ఒక వర్గానికే కట్టబెట్టారు.
ఉపాధి లేకుండా యువతను నిర్వీర్యం చేస్తున్న జగన్‌రెడ్డి

# జనసేన పొత్తుతో రాష్ట్రానికి వెలుగులు తెస్తామన్న లోకేష్

- బడుగు, బలహీన వర్గాలపై దాడులు, ఇతర అరాచకాలు దారుణం
- ఏం తప్పు చేశారని చంద్రబాబును అరెస్టు చేశారు
- కరువు, జగన్‌లు కవల పిల్లలు
- రెండు లక్షలకు పైగా ఉద్యోగాల హామీ ఏమైంది?
- అభివృద్ధి ఆధారిత సంక్షేమాన్ని పకడ్బందీగా అమలు చేస్తాం
- ప్రశ్నించేవాళ్లపై ప్రజాస్వామ్యంలో దాడులెలా చేస్తారు?
- పొత్తుకు సంబంధించి ఇబ్బందులు ఏర్పడితే చర్చించి పరిష్కరించుకుంటాం



తెలుగు దేశానికి జనసేన మద్దతివ్వటం ఇదేమి మొదటిసారి కాదని, నవ్యాంధ్ర ప్రయోజనాల దృష్ట్యా సమర్థవంతమైన నాయకత్వం అందించటం కోసం 2014లో తెదేపాకు ఆ పార్టీ మద్దతిచ్చి ప్రభుత్వ ఏర్పాటుకు సహకరించిందని, దరిమిలా అనేక సంక్షేమ కార్యక్రమాలను గత తెలుగుదేశం ప్రభుత్వం అమలు చేసిందని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గుర్తుచేశారు. అదే బాటలో.. రాష్ట్ర భవిత కోసం మరో సారి కలిసి పోటీచేయాలని నిర్ణయించుకున్నామని ఆయన స్పష్టం చేశారు. రాజమహేంద్రవరంలో నిన్న జరిగిన ఇరుపక్షాల సంయుక్తకార్యాచరణ కమిటీ సమావేశం అనంతరం లోకేష్ పత్రికల వారితో మాట్లాడారు.

### బడుగు, బలహీనవర్గాలపై నిరంతర దాడులు

వైసీపీ పాలనలో విచ్చలవిడిగా దారుణాలు, దురాగతాలు జరుగుతున్నాయని లోకేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలపై జరుగుతున్న దాష్టీకాలు, సోదరిని వేధించినవారిని ప్రశ్నించినందుకు బాపట్ల జిల్లాలో అమర్నాథ్ అనే యువకుడిని పెట్రోల్ పోసి తగుల బెట్టిన దారుణ ఘటన, డాక్టర్ సుధాకర్‌తో మొదలుపెట్టి దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యంను హత్య చేసి డోర్ డెలివరి చేయటం, 25ఎస్సీ సంక్షేమ పథకాలను రద్దుచేయటం జగన్ మానసికతకు అద్దం పడుతున్నాయని ఆయన వివరించారు. ఆత్మహత్యను పాపంగా పరిగణించే ఇస్లాం మతానికి చెందిన పదేళ్ల పలమనేరు పాప స్కూల్‌లో ఫస్ట్ ర్యాంకు సంపాదిస్తూ తమ పాపకు అడ్డుగా నిలుస్తోందని ఒక వైసీపీ నేత ఆ అమ్మాయిని వేధించి ఆత్మహత్యకు గురిచేయటం ఏం సూచిస్తున్నాయని లోకేష్ ప్రశ్నించారు.

### కరువు పట్ల నిర్లక్ష్యం

రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులను పూర్తిగా నిర్లక్ష్యం చేసి, కనీసం మరమ్మత్తు పనులు కూడా చేయకుండా, నాచు కూడా తీయకుండా రాష్ట్రంలో 34 లక్షల ఎకరాల్లో పంట నష్టంతో రైతాంగ దుస్థితికి కారణభూతుడైన ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి తాను, కరువు కవల పిల్లలని నిరూపించుకున్నాడని నారా లోకేష్ మండిపడ్డారు. దేశ వ్యాప్తంగా రైతుల ఆత్మహత్యల్లో మూడో స్థానంలోను, కౌలు రైతుల ఆత్మహత్యల్లో రెండో స్థానంలోను మన రాష్ట్రం ఉండటానికి జగన్‌రెడ్డే కారణమని లోకేష్ తెలిపారు. గత నాలుగున్నరేళ్లలో ఒక్క కొత్త పరిశ్రమ కూడా రాష్ట్రంలో ఏర్పాటు కాలేదని, దరిమిలా నిరుద్యోగం తాండవిస్తున్నా 2లక్షల 30వేల ఖాళీగా ఉన్న ఉద్యోగా లను భర్తీ చేస్తామని హామీ ఇచ్చి జగన్‌రెడ్డి దాన్ని గాలికి వదిలేశారని..వీటన్నింటి కారణంగా రాష్ట్ర ప్రజలు పక్క రాష్ట్రాలకు వలస పోతున్నారని లోకేష్ ఆవేదన వ్యక్తం చేశారు.

జగన్‌రెడ్డి తన అరాచకాలను ప్రశ్నిస్తూ, పోరాటం చేస్తున్నవారిపై దాడులకు దిగజారుతున్నారని, అచ్చెన్నాయుడుతో మొదలైన వేధింపులు నిరాఘాటంగా కొనసాగుతున్నాయని.. అవి చంద్రబాబును అరెస్టు చేసే పరాకాష్ఠకు చేరుకున్నాయని లోకేష్ వివరించారు. ఏ తప్పు చేశారని చంద్రబాబును అరెస్టు చేశారని ఆయన నిలదీశారు. వ్యవస్థలను మేనేజ్ చేస్తూ తమ అక్రమాలను జగన్ రెడ్డి కొనసాగిస్తున్నారని ఆయన తెలిపారు. పవన్ కల్యాణ్ ఇటీవల మంగళగిరికి రావాలనుకుంటే అడ్డుకుని ఆయన విమానం ఎగరకుండా చేశారని.. తరువాత రాష్ట్ర సరిహద్దుల్లో ఆపేశారని లోకేష్ గుర్తు చేశారు.

రాష్ట్రంలో ఈ విధంగా అరాచకాలు జరుగుతున్న నేపథ్యంలో రాజమహేంద్రవరంలో ఇరు పార్టీల నాయకులు సమావేశమయ్యారని లోకేష్ వివరించారు. పొత్తుకు సంబంధించి ఒక పాత్రికేయుడు సంధించిన ప్రశ్నకు సంధిస్తూ సంకీర్ణ ప్రభుత్వంతో రాష్ట్రానికి మంచి రోజులు తెస్తామని.. నియోజకవర్గాలపరంగా ఏవైనా సమస్యలు ఎదురైతే చర్చించుకుని పరిష్కరించుకుంటామని లోకేష్ స్పష్టం చేశారు.

# తెదేపా -జనసేన సమన్వయ సమావేశంలో ఆమోదించిన తీర్మానాలు

### చంద్రబాబు అక్రమ అరెస్టు ఖండన తీర్మానం

వైసీపీ పాలనలో వేధింపులు నిత్యకృత్యమయ్యాయి. ప్రజా సమస్యలపై పోరాడే ప్రతిపక్ష పార్టీల నేతలను నిర్బంధాలకు గురిచేస్తున్న అరాచక ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రతిపక్షాలు ప్రజా ఉద్యమాలు చేపట్ట రాదనే విధంగా నియంత పాలన కొనసాగిస్తున్నారు. తెలుగు దేశంపార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి అక్రమ అరెస్టును టీడీపీ-జనసేన సమన్వయ సమావేశం తీవ్రంగా ఖండిస్తోంది. ప్రజా సమస్యలపై నిలదీస్తూ, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజా క్షేత్రంలో ఎండగడుతున్నారనే దురుద్దేశంతో తప్పుడు కేసు పెట్టి అరెస్టు చేశారు. కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారు. పలు కేసుల పేరుతో చంద్రబాబు గారిని వీలైనంత ఎక్కువ కాలం జైల్లోనే నిర్బంధించాలనే కుట్ర జరుగుతోంది. ఎటువంటి మచ్చ లేకుండా ముఖ్యమంత్రిగా, ప్రతిపక్ష నాయకునిగా, గత 45 ఏళ్లగా తెలుగు జాతి ఉన్నతికి, ఉమ్మడి, నవ్యాంధ్ర రాష్ట్రాల అభివృద్ధి, శ్రేయస్సుకు అహర్నిశలూ శ్రమించిన నిత్యకృషీవలుడు చంద్రబాబు నాయుడు గారిని ఈ విధంగా నిర్బంధించడాన్ని తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీలు తీవ్రంగా నిరసిస్తున్నాయి. చంద్రబాబు గారి అక్రమ నిర్బంధానికి వ్యతిరేకంగా కుల, మత, ప్రాంతాలకు అతీతంగా రాష్ట్రం, దేశం, విదేశాల్లో స్వచ్ఛందంగా నిరసనలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కాముకులు, ప్రజాస్వామ్య వాదులకు ఈ రెండు పార్టీలు మనస్ఫూర్తిగా అభినందనలు, ధన్యవాదాలు తెలియజేస్తున్నాయి.

### అభివృద్ధి, సంక్షేమాలతో కూడిన పాలనపై హామీ ఇచ్చే తీర్మానం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అరాచక పాలకుల నుంచి కాపాడుకొని అభివృద్ధి చేసుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. ఇందుకోసం ఐక్య కార్యాచరణతో ముందడుగు వేయాలని చారిత్రక నిర్ణయం తీసుకున్న తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికీ, జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారికి హృదయపూర్వకంగా అభినందనలు తెలియచేస్తున్నాం. ఈ మేలు కలయికను... పొత్తు ఆవశ్యకతను మనసారా స్వాగతించిన ఇరు పార్టీల నాయకులను, కార్యకర్తలను, ప్రజలను అభినందిస్తూ తీర్మానం చేస్తున్నాం.

రాష్ట్ర ప్రయోజనాల కోసం టీడీపీ, జనసేన కలిసి పనిచేయటం కొత్తగా తీసుకున్న నిర్ణయంకాదు. 2014 ఎన్నికలప్పుడు కూడా ఇరు పార్టీలు కలిసి పనిచేయటం జరిగింది. రాష్ట్ర రాజకీయాల్లో స్థిరత్వం కోసం, అనుభవజ్ఞులైన నాయకత్వం రాష్ట్రానికి అవసరమని భావితరాల భవిష్యత్తు కోసం జనసేన, టీడీపీ సమన్వయంతో వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ముందుకు వెళ్లాలని నిర్ణయించడం జరిగింది. రాష్ట్ర సమగ్ర అభివృద్ధికీ, ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరి సంక్షేమానికీ తెలుగుదేశం, జనసేన పొత్తు దోహదం చేస్తుందని ప్రగాఢంగా విశ్వసిస్తున్న ప్రజల నమ్మకాన్ని నిలబెడతామని ఈ సమావేశం హామీ ఇస్తుంది.

### అరాచకాలను అరికట్టి... కొత్త వెలుగులు తెస్తాం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాజ్యాంగబద్ధమైన పాలన లేదు. చట్టం, నిబంధనలు, ప్రజా క్షేమం, రాష్ట్ర అభివృద్ధి అనేవి కనిపించడం లేదు. ప్రజావేదిక కూల్చివేతతో మొదలుపెట్టిన ఈ పాలనలో అవినీతి, అధికార దుర్వినియోగం, అరాచకం, అక్రమ అరెస్టులు, రాజకీయ కక్ష సాధింపులు, సామాన్యులపై వేధింపులు మాత్రమే ఉన్నాయి. వైసీపీ పాలనంతా ప్రజలకు పీడగా మిగిలింది. పాలసీ టెర్రరిజంతో రాష్ట్రాన్ని వైసీపీ అస్తవ్యస్తం చేసింది. పీపీఏల రద్దు, మద్యం, మైనింగ్, ఇసుకలో దోపిడి, భూకబ్జాలు వంటివాటితో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. వైసీపీ గ్రహణం నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని విముక్తం చేసే దిశగా తెలుగుదేశం, జనసేన ఐక్యంగా... అకుంఠిత దీక్షతో ఈ దసరా నుంచి ముందుకు వెళ్తుంది. రైతులను, మహిళలను కార్మికులను, ఉద్యోగులను, నిరుద్యోగులను, ఎస్సీ, బీసీ, ఎస్టీ, మైనార్టీ, ఈబీసీ... ఇలా ప్రతి వర్గాన్నీ వంచించి అబద్ధపు పాలన సాగిస్తున్న వైసీపీ పాలనలోని వైఫల్యాలను, చేస్తున్న మోసాలను ప్రజలకు తెలియచెబుతాం. రాష్ట్ర అభివృద్ధి, ఆర్థిక స్థితిని జగన్ రెడ్డి ఎంతగా దిగజార్చాడో వివరిస్తాం. పథకాల లబ్ధిని అందించడంలో చేస్తున్న వంచనను విడమరచి చెబుతాం. అభివృద్ధి వికేంద్రీకరణ తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం. గతంలో కూడా తెలుగుదేశం13 జిల్లాల అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక రూపొందించి అమలు చేయడం జరిగింది. భవిష్యత్తులో కూడా ఇదే విధానంతో ముందుకు వెళ్లడం జరుగుతుంది. అమరావతికి వచ్చిన ఇబ్బందులు కూడా సమసిపోతాయి. పోలవరం సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాలు త్వరితగతిన పూర్తిచేయుటం, అనుభవజ్ఞులైన, స్థిరమైన నాయకత్వంతోనే సాధ్యమని టీడీపీ, జనసేన బలంగా అభిప్రాయ పడుతున్నాయి.

బడుగు బలహీన వర్గాలు, పేదల సంక్షేమం... రాష్ట్ర అభ్యున్నతి... పారిశ్రామిక పురోగతి... యువత భవిష్యత్తు... ఆడపడుచుల రక్షణ.... శాంతిభద్రతల పరిరక్షణ... రైతులు, కౌలు రైతులు, రైతు కూలీలు, కార్మికుల భవిష్యత్తుకు తెలుగుదేశం, జనసేన కూటమి కట్టుబడి ఉందని తీర్మానం చేస్తున్నాం. ఈ కూటమి ద్వారా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి, ప్రతి కుటుంబానికి కొత్త వెలుగులు తీసుక-్నవస్తామని విజయదశమి పర్వదినాన హామీ ఇస్తున్నాం.

# ప్రజలను కదిలించిన చంద్రబాబు లేఖ

## కంగారు పడుతున్న జగన్ బృందం

ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి రాజకీయ కక్ష, కుట్రల కారణంగా నేటితో 46 రోజులుగా రాజమహేంద్ర వరం సెంట్రల్ జైల్లో నిర్బంధంలో ఉన్న తెదేపా అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారంనాడు ప్రజలను ఉద్దేశించి రాసిన బహిరంగ లేఖ.. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలను తీవ్రంగా కదిలించింది.

సంక్షిప్తంగా రాసిన ఒక పేజీ లేఖలో చంద్రబాబు వాడిన భాష, వ్యక్తం చేసిన అభిప్రాయాలు ఆయన గత 45 ఏళ్ల రాజకీయ అధ్యాయానికి, ప్రజా సంక్షేమం, అభివృద్ధి పట్ల ఆయన నిరంతర తపన, జగన్ రెడ్డి కుట్రలకు అద్దం పట్టిందని ప్రజలు భావిస్తున్నారు. ఇప్పటికే చంద్రబాబు విడుదలపై ప్రజల్లో వ్యక్తమవుతున్న ఉత్కంఠ.. ఈ లేఖ తరువాత ఆయన ఎప్పుడు బయటికి వస్తారు.. ఆయనను ఎప్పుడు కలుస్తాము అన్న ఆతృత, ఆవేదన మరింత రెట్టింపు అయిందని పలువురు అభిప్రాయ పడుతున్నారు.

"నేను జైలులో లేను.. మీ అందరి గుండెల్లో ఉన్నాను.. ఉవ్వెత్తున ఎగిసిపడుతున్న ప్రజా చైతన్యంలో ఉన్నాను.. ప్రజలే నా కుటుంబం.. ఓటమి భయంతో నన్ను జైలు గోడల మధ్య బంధించి ప్రజలకు దూరం చేశామనుకుంటున్నారు.. ప్రజల నుంచి ఒక్క రోజు కాదుకదా!.. ఒక్క క్షణం కూడా నన్ను దూరం చేయలేరు" అంటూ చంద్రబాబు రాసిన తీరు ప్రజల హృదయాంతరాలను తాకింది.

"జనమే నా బలం. జనమే నా ధైర్యం. దేశ విదేశాలలో నా కోసం రోడ్డెక్కిన ప్రజలు వివిధ రూపాల్లో మద్దతు తెలుపుతున్నారు. నా క్షేమం కోసం కుల, మత, ప్రాంతాలకు అతీతంగా మీరు చేసిన ప్రార్థనలు ఫలిస్తాయి. న్యాయం ఆలస్యం అవ్వొచ్చునేమోకానీ, అంతిమంగా గెలిచేది న్యాయమే. మీ అభిమానం, ఆశీస్సులతో త్వరలోనే బయటకు వస్తాను" అంటూ చంద్రబాబు చెప్పిన మాటలు ఆయన విడుదల కోసం ఆతృతతో ఎదురుచూస్తున్నవారికి ఒక పక్క కొంత ఊరటనిచ్చినా, ఆ శుభదినం ఎప్పుడా అన్న ఉత్కంఠ మాత్రం ఇనుమడించింది.

"సంకెళ్లు నా సంకల్పాన్ని బంధించలేవు. జైలు గోడలు నా ఆత్మ విశ్వాసాన్ని దెబ్బతీయలేవు. జైలు ఊచలు నన్ను ప్రజల నుంచి దూరం చేయలేవు" అన్న చంద్రబాబు మాటలతో నాలుగు దశాబ్దాలుగా ప్రజా శ్రేయస్సు కోసం ఆయన పడిన శ్రమను, ప్రజల పట్ల ఆయన నమ్మకాన్ని ప్రజలు గుర్తుకు తేగా.. వారి కళ్లు చెమ్మగిల్లాయి.

దసరా సందర్భంగా.. "చెడు గెలిచినా నిలవదు, మంచి తాత్కాలికంగా ఓడినట్లు కనిపించినా కాల పరీక్షలో గెలిచి తీరుతుంది. త్వరలోనే చెడుపై మంచి విజయం సాధిస్తుంది" అంటూ రాష్ట్రంలో నెలకొన్న విధ్వంసక పాలనను అంతం చేయాల్సిన అవసరాన్ని చంద్రబాబు తెలియజేస్తూ.. తాను బయటికి వచ్చేదాక నియంత పాలనపై శాంతియుతంగానే పోరాటం చేయాలంటూ సూచించటం ప్రజాస్వామ్య విలువల పట్ల ఆయనకు ఉన్న గౌరవాన్ని వెల్లడించిందని పరిశీలకులు అంటున్నారు.

### కంగారులో జగన్ శిబిరం

చంద్రబాబు అక్రమ అరెస్టుకు వ్యతిరేకంగా గత 40 రోజులకు పైగా ప్రజల్లో పెల్లుబుకుతున్న అసంతృప్తి, నిరసన ఇప్పటికే కలవరాన్ని సృష్టించింది. ఈ తాజా లేఖతో ఆయన ప్రజల హృదయాలను మరింతగా తాకటంతో దీని పరిణామాల దృష్ట్యా వైసీపీ నాయకులు మరింత కంగారుకు గురవుతున్నారు. ఎన్నికల తరుణంలో లేనిపోని తలనొప్పిని జగన్ రెడ్డి కలిగించాడని.. మున్ముందు ఈయన వైఖరి ఇంకెన్ని దుష్పరిణామాలను కలిగిస్తుందోనని వారు ఆందోళన పడుతున్నట్లు సమాచారం.

జైలు నుండి చంద్రబాబు రాసిన బహిరంగ లేఖపై వైసీపీ నాయకులు లేవనెత్తిన ప్రశ్నలు, చేసిన వ్యాఖ్యలు, ఆ లేఖ వెల్లడైన వెంటనే మంత్రి అంబటి రాంబాబు మీడియా సమావేశం పెట్టి చేసిన వ్యాఖ్యలు జగన్ రెడ్డి శిబిరంలో నెలకొన్న ఆందోళనకు అద్దం పడుతోందని పరిశీలకుల అభిప్రాయం. అంబటి అసంబద్ధ వ్యాఖ్యలను పలువురు తీవ్రంగా ఆక్షేపిస్తున్నారు.

"లేఖలో మొదటి వాక్యమే మీరు జైల్లో లేరని రాశారు. కాబట్టి దయచేసి మీ న్యాయ పోరాటం మొత్తాన్ని ఆపేయండి. క్వాష్ పిటిషన్ లు, బెయిల్ పిటిషన్లను ఉపసంహరించుకోండి" అంటూ మంత్రి చేసిన వ్యాఖ్య హాస్యాస్పదంగా ఉందని వారంటున్నారు.

అక్రమంగా జగన్ బృందం జైల్లో నిర్బంధించినా.. ప్రజల హృదయాల్లో ఉన్నానని చంద్రబాబు అనటం ఆయన పట్ల ప్రజల వాత్సల్యాన్ని తెలుపుతుందేగానీ దారుణ నిర్బంధాన్ని ఎలా కాదనగలదు? అవహేళన చేసే ప్రయత్నంలో భాగంగా.. మంత్రి రాంబాబు అసంబద్ధ వ్యాఖ్యలు చేయటం జగన్ శిబిరంలో పేరుకుంటున్న నైరాశ్యానికి అద్దం పడుతుందని రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం.



# వైసీపీ తెగులు పోవాలంటే...
# టీడీపీ - జనసేన వ్యాక్సిన్ అవసరం

















# మనం చేద్దాం.. జగనాసుర దహనం!

## చంద్రబాబు అక్రమ అరెస్టుపై టీడీపీ నిరసన విజయవంతం • రాజమహేంద్రవరంలో పాల్గొన్న లోకేష్, అచ్చెన్నాయుడు





అమరావతి: టీడీపీ అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా ఆ పార్టీ మరో వినూత్న కార్యక్రమం చేపట్టింది. గతంలో చేపట్టిన 'మోత మోగిద్దాం', 'కాంతితో క్రాంతి, 'న్యాయానికి సంకెళ్లు'' తరహాలోనే తాజాగా మనం చేద్దాం జగనాసుర దహనం' పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా నిరసన చేపట్టింది. ఏపీ తెదేపా అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్ పిలుపుమేరకు వైకాపా ప్రభుత్వ నిరంకుశ వైఖరిని ఖండిస్తూ "సైకో జగన్ పోవాలి" అని రాసిన పత్రాలను ప్రజలు, పార్టీ శ్రేణులు దహనం చేశారు. నిరసనలకు సంబంధించిన వీడియోలను తీసి సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేస్తున్నారు. జగన్ అనే చెడుపై చంద్రబాబు అనే మంచి సాధించబోయే విజయంగా ఈ దసరా పండుగ చేసుకోవాలని టీడీపీ కోరింది. చంద్రబాబు అక్రమ అరెస్ట్ ని నిరసిస్తూ రాజమహేంద్రవరం క్యాంప్ సైట్ వద్ద జగనాసుర దహనం కార్యక్రమం.

అరాచక, విధ్వంసక పాలన సాగిస్తున్న సైకో జగనాసురుడి పీడ పోవాలని నినాదాలు చేస్తూ సైకో పోవాలి అని రాసి ఉన్న పత్రాలను టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, అయన సతీమణి బ్రాహ్మణి దహనం చేశారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, పార్టీ ఇంఛార్జులు, ఇతర ముఖ్యనేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. మంగళగిరిలోని ఎన్టీఆర్ భవన్ వద్ద చేపట్టిన నిరసన కార్యక్రమంలో తెదేపా సీనియర్ నేతలు నక్కా అనంద్‌బాబు, వర్ల రామయ్య, దేవినేని ఉమామహేశ్వరరావు, పరుచూరి అశోక్‌బాబు, బుచ్చి రాంప్రసాద్, ఏ ఎస్ రామకృష్ణ పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.











# తిరుపతి చేరుకున్న భువనేశ్వరి

## ఘనస్వాగతం పలికిన పార్టీ నేతలు

తిరుపతి: తిరుపతి జిల్లాలో బుధవారం నుంచి జరగనున్న నిజం గెలవాలి కార్యక్రమంలో పాల్గొనేందుకు టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరి తిరుపతి చేరుకున్నారు. రేణిగుంట విమానాశ్రయంలో భువనేశ్వరికి పార్టీ నేతలు, కార్యకర్తలు స్వాగతం పలికారు. స్వాగతం పలికిన వారిలో మాజీ మంత్రులు అమర్నాథ్‌రెడ్డి, సోమిరెడ్డి చంద్ర మోహన్‌రెడ్డి, ఎమ్మెల్సీలు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి , కంచర్ల శ్రీకాంత్, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, తిరుపతి పార్లమెంట్ అధ్యక్షుడు నరసింహ యాదవ్, పార్టీ నేతలు పులివర్తి నాని, బొజ్జల సుధీర్ రెడ్డి, ఇతర నేతలు ఉన్నారు.











# మొత్తం ఉత్తరాంధ్రనే అవమానించారు

## మంత్రి పెద్దిరెడ్డి క్షమాపణ చెప్పాలన్న రామ్మోహన్‌నాయుడు

శ్రీకాకుళం: ఉత్తరాంధ్రపై ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిది దొంగ ప్రేమని, ఇక్కడి ప్రజలను ఉద్ధరించటానికి కాదు... దోచుకోవటానికి వస్తున్నారని, మంత్రి పెద్దిరెడ్డి పుంగనూరులో రౌడీ మాఫియాలను నడుపుతున్నారని టీడీపీ ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు విమర్శించారు. సోమవారం ఆయన శ్రీకాకుళంలో మీడియాతో మాట్లాడుతూ పుంగనూరులో నలుగురు వ్యక్తులకు జరిగింది అవమానం కాదని... యావత్ ఉత్తరాంధ్రను అవమానించారని, ఇతర జిల్లాలకు వెళ్లాలంటే వీసా, పాస్ పోర్టు తీసుకోవాలా అని ప్రశ్నించారు. తెలుగుదేశం అధినేత చంద్రబాబు అవినీతికి పాల్పడ్డారని వైసీపీ నేతలు విమర్శలు చేస్తున్నారని, ఒక్క ఆధారం చూపించగలరా? అని నిలదీశారు. జగన్ అవినీతిని ఆధారాలతో సహా ప్రజలకు వివరిస్తామన్నారు. కాలయాపన చేసి చంద్రబాబును జైలులో వీలైనంత ఎక్కువ కాలం నిర్బంధించాలని చూస్తున్నారని, న్యాయం ఒకరోజు అలస్యంగా అయినా గెలుస్తుందని ఆయన అన్నారు.

చంద్రబాబు అరెస్టు మా అందరికీ బాధాకరమైన విషయమని, తిత్లీ తుఫాన్ సమయంలో శ్రీకాకుళం జిల్లా ప్రజలతో కలిసి బాబు దసరా జరుపుకున్నారని,



ప్రజా నాయకుడిపై అక్రమ కేసు పెట్టి అరెస్ట్ చేశారని రామ్మోహన్ నాయుడు విమర్శించారు. దేశం మొత్తం బాబు వెంట ఉన్నారని... ఆయనకు సంఘీభావం తెలుపుతున్నారన్నారు. టీడీపీ శ్రేణులు కేసులకు భయపడకుండా చంద్రబాబు అరెస్టుపై పోరాటం చేస్తున్నారన్నారు.

పుంగనూరులో సిక్కోలు వాసులను అవమానించడం దారుణమని, పుంగనూరు భారత దేశంలో లేదా?... సైకిల్ యాత్ర చేస్తున్న కార్యకర్తలను అవమానిస్తారా?...అంటూ రామ్మోహన్‌నాయుడు మండిపడ్డారు. మా జిల్లా వాసులను బట్టలు విప్పి పెద్దిరెడ్డి అనుచరులు అవమానించారన్నారు. పెద్దిరెడ్డి రాయలసీమ పరువు తీస్తున్నారన్నారు. పార్లమెంట్‌లో మిథున్ రెడ్డి తనను అవమానించే ప్రయత్నం చేశారని, ఇప్పుడు శ్రీకాకుళం జిల్లా వాసులను అవమానించారని.. పెద్దిరెడ్డి క్షమాపణ చెప్పాలని, మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

**పుంగనూరు దౌర్జన్య ఘటన పై వెల్లువెత్తుతున్న ఆగ్రహజ్వాలలు**

సిక్కోలు వాసులను అవమానిస్తే చూస్తూ ఊరుకోమని, నిరసన చేసే హక్కు రాజ్యాంగం ఇచ్చిన హక్కు అని, సైకిల్ యాత్ర చేస్తున్న బీసీ వ్యక్తులని నోటికివచ్చినట్టు మాట్లాడుతారా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం జగన్, మంత్రులు ఈ ఘటనపై ఎందుకు నోరు మెదపరని ప్రశ్నించారు. శ్రీకాకుళం జిల్లా వ్యక్తులను అవమానిస్తే ఈ ప్రాంత మంత్రులు నోరు మూసుకుంటారా? అని నిలదీశారు. ఉత్తరాంధ్ర రాజధాని పేరిట వస్తున్నది మమ్మల్ని అవమానించటానికా?.. రాజారెడ్డి రాజ్యాంగం వద్దనుకునే విజయలక్ష్మిని వైజాగ్ ప్రజలు ఓడించారన్నారు. పెద్దిరెడ్డి అండతో ఆయన అనుచరులు చెలరేగిపోతున్నారని, పోలీసులు ఏం చేస్తున్నారని రామ్మోహన్ నాయుడు ప్రశ్నించారు.

### పుంగనూరు ఘటన ఉత్తరాంధ్రుల ఆత్మగౌరవానికి సంబంధించిన విషయం: విష్ణుకుమార్ రాజు

విశాఖపట్నం: స్కిల్ కేసులో రిమాండులో వున్న చంద్రబాబుకు మద్దతుగా కొందరు టీడీపీ అభిమానులు శ్రీకాకుళం నుంచి కుప్పం వరకు సైకిల్ యాత్ర చేపట్టగా, పుంగనూరు మండలంలో వైసీపీ నేత చెంగలాపురం సూరి వారితో పసుపు చొక్కాలు విప్పించిన ఘటన రాజకీయ దుమారం రేపుతోంది. ఈ ఘటనపై టీడీపీ నేతలు మండి పడుతున్నారు. తాజాగా, ఈ అంశంపై బీజేపీ నేత విష్ణుకుమార్ రాజు కూడా తీవ్రంగా స్పందించారు. పుంగనూరు ఘటన ఉత్తరాంధ్రుల ఆత్మగౌరవానికి సంబంధించిన అంశం అని వ్యాఖ్యానించారు. ఉత్తరాంధ్రులంటే అంత చిన్న చూపా... ఉత్తరాంధ్రలో వైసీపీకి ఒక్క సీటు కూడా రాకుండా బుద్ధి చెప్పాలి అని పిలుపునిచ్చారు. సీఎం జగన్ పుంగనూరును పెద్దిరెడ్డికి రాసిచ్చేశారా? అని విష్ణుకుమార్ రాజు ప్రశ్నించారు. విశాఖలో సోమవారం మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ ఘటనను మానవ హక్కుల కమిషన్ సుమోటోగా తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇది అత్యంత హేయమైన ఘటన అని, సదరు రౌడీ మూకలు జగన్ కు, పెద్దిరెడ్డికి అత్యంత సన్నిహితులని విష్ణుకుమార్ రాజు ఆరోపించారు.

### పుంగనూరునే పెద్దిరెడ్డికి రాసిచ్చేశారా: అమర్‌నాథ్‌రెడ్డి

చిత్తూరు: పుంగనూరులో టీడీపీ కార్యకర్తలపై దౌర్జన్యం చేసిన ఘటన దారుణమని టీడీపీ సీనియర్ నాయకుడు, మాజీమంత్రి అమర్‌నాథ్‌రెడ్డి విమర్శించారు. పుంగనూరు ఘటనపై మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి స్పందించాలని డిమాండ్ చేశారు. టీడీపీ కార్యకర్తలను చొక్కాలు విప్పించి,సైకిళ్లకు ఉన్న టీడీపీ జెండాలను బలవంతంగా తీసేయించిన ఘటనపై చిత్తూరు జిల్లా ఎస్పీ రిశాంత్‌రెడ్డి స్పందించిన తీరు హాస్యాస్పదంగా ఉందన్నారు. పోలీసులు మంత్రి పెద్దిరెడ్డికి కొమ్ముకాస్తున్నారని ఆరోపించారు. కాగా టీటీడీ తీసుకుంటున్న నిర్ణయాలపై ప్రజల్లో గందరగోళం నెలకొందన్నారు.

## పేదలకు పండగ పూటా పస్తులే: పరిటాల సునీత

- బహిరంగ మార్కెట్లో ధరల బాదుడు
- రేషన్ షాపుల్లో పప్పు, పంచదార దూరం
- పేదల్ని పస్తులుంచి ప్యాలెస్‌లో ఎంజాయ్ చేస్తున్న జగన్‌రెడ్డి

అమరావతి: పండుగ నాడు పిండి వంటలు, కొత్తబట్టలతో కళకళలాడాల్సిన గ్రామాలు జగనాసురుడి దుర్మార్గాలతో నిస్తేజంగా తయారయ్యాయని టీడీపీ నాయకురాలు, మాజీమంత్రి పరిటాల సునీత విమర్శించారు. పేదల్ని పస్తులుంచి ప్యాలెస్‌లో జగన్‌రెడ్డి సరదాలు చేస్తున్నారన్నారు. పెరిగిన ధరలతో పేదలు పండగ చేసుకోవాలంటే బెంబేలెత్తే పరిస్థితి నెలకొందని సోమవారం ఒక



ప్రకటనలో సునీత పేర్కొన్నారు. కూరగాయల ధరలు మండిపోతున్నాయి. నిత్యావసర వస్తువుల ధరలు వణికిస్తున్నాయి. అయినా రాష్ట్ర ప్రభుత్వం నియంత్రణపై గానీ, పేదలకు సబ్సిడీపై అందించే విషయంపై గానీ కనీసం దృష్టి పెట్టిన దాఖలాలు లేవు. చివరికి రేషన్ షాపుల్లో బియ్యం తప్ప ఇంకేమీ ఇవ్వకుండా కోత పెట్టారు. పప్పు, పంచధార, గోధుమలు, గోధుమ పిండి, వంటనూనె లాంటి అన్ని సరుకులకూ కోత పెట్టారు. గతంలో రేషన్ షాపుల్లో 8రకాల సరుకులిచ్చి పేదలకు అండగా నిలిచాం. నేడు నిత్యావసరాలపై నియంత్రణ లేదు. రేషన్ షాపుల్లో ఏకంగా సరుకులే లేవు. ఒకవైపు ఉపాధి దూరం చేసి, మరోవైపు నిత్యావసరాల ధరల మోత మోగిస్తూ పేదల్ని దగా చేశారు. కడుపు నింపుకోవాలంటే ప్రజలు వలసలు వెళ్లాల్సిన దుస్థితి కల్పించారు. ధరలు దిగిరావాలంటే.. జగన్‌రెడ్డి దిగిపోవాలని రాష్ట్రమంతా నినదిస్తోందని సునీత అన్నారు.

## జైల్లో ఉండాల్సింది చంద్రబాబులాంటి వారు కాదు: మోత్కుపల్లి

**జైల్లో ఉండాల్సింది కిరాతకులు మాత్రమే**
**చంద్రబాబు అరెస్టుతో తెలుగు ప్రజలు ఆందోళన చెందుతున్నారు**
**జగన్ ఆటలు ఇక సాగవు...**
**ప్రజలు ఆయన కుట్రలను తిప్పికొడతారు**

హైదరాబాద్: టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ తెలంగాణ నేత, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు బేగంపేటలోని తన నివాసంలో ఉపవాస దీక్ష చేేట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చంద్రబాబును అక్రమంగా నిర్బంధించి జైల్లో పెట్టారన్నారు. జైల్లో ఉండాల్సింది కిరాతకులు మాత్రమేనని, కానీ ప్రజల కోసం జీవితాన్ని అంకితం చేసిన చంద్రబాబు లాంటి వారు కాదన్నారు. జగన్ జైల్లో ఉండి వచ్చినంత మాత్రాన మిగిలిన వారు కూడా జైలుకు వెళ్లాలా? అని ప్రశ్నించారు.

చంద్రబాబు అరెస్టుతో తెలుగు ప్రజలు ఆందోళన చెందుతున్నారన్నారు. ఆయనను మానసిక క్షోభకు గురిచేస్తుంటే అందరూ తల్లడిల్లిపోతున్నారన్నారు. చంద్రబాబుకు బెయిల్ రాకుండా కుట్రలుచేస్తున్నారని ఆరోపించారు. జగన్ రాజ్యంలో ఎవరైనాసుఖంగా ఉన్నారా? అని నిలదీశారు. జగన్ కారణంగా రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ మిగిలిపోయిందన్నారు. ఇక జగన్ ఆటలు సాగవని, ప్రజలు ఇక ఆయన కుట్రలను సాగనివ్వరన్నారు. నీ తండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డి పాలించినా ఇన్ని కుట్రలు చేయలేదన్నారు. తాను కడుపుమండి మాట్లాడుతున్నానని, ఇక ప్రజలు జగన్ ఆట కట్టించడం ఖాయమన్నారు. డాక్టర్ సుధాకర్‌ను చంపిన పాపం జగన్‌దే అన్నారు. పేద ప్రజలుఇచ్చిన అధికారాన్ని ఆయన దుర్మార్గంగా ఉపయోగించుకుంటున్నారన్నారు.

# రచ్చ రచ్చగా.. హంస వాహనసేవ!

- హంసవాహనం ఎక్కుతానని వెల్లంపల్లి పట్టు
- వీలు కాదనటంతో అలిగి పాసులు వెనక్కి పంపిన వైనం
- మాజీమంత్రి తీరు సరికాదంటూ పరోక్షంగా తప్పుబట్టిన మంత్రి కొట్టు

విజయవాడ: దుర్గమ్మవారి సాక్షిగా హంస వాహన సేవ రచ్చ రచ్చగా మారింది. పండగపూట కూడా దేవాదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ.. మాజీ మంత్రి, ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాస్ మధ్య వివాదం చెలరేగింది. ఇంద్రకీలాద్రిలో దసరా ఉత్సవాల ముగింపు సందర్భంగా హంసవాహన సేవ పాసుల జారీలో వివాదం నెలకొంది. తనను హంసవాహనం పైకి ఎక్కించాల్సిందేనంటూ దేవాదాయశాఖ మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు మొండిపట్టుతో అలకబూని చివరకు తనకు ఇచ్చిన ఘాట్ పాసులను వెనక్కి పంపించారు. దీనిపై దేవాదాయ మంత్రి కొట్టు సత్య



నారాయణ పరోక్షంగా వెల్లంపల్లి తీరును తప్పుబట్టారు. మేమేమైనా పూజారులమా.. హంస వాహనం ఎక్కటానికి.. అని మాజీమంత్రి తీరును తప్పుపడుతున్నట్లుగా వ్యాఖ్యానించారు. సోమవారం సాయంత్రం కృష్ణా నదిలో దుర్గామల్లేశ్వరస్వామి వారి హంసవాహన సేవను నిర్వహించారు. ఈ క్రమంలో వైదిక కమిటీ సభ్యులు సహా 31 మందికే హంస వాహనంపై వెళ్లేందుకు జిల్లా కలెక్టర్ అనుమతి ఇచ్చారు. నేతలు, పాలకమండలి సభ్యులకు హంస వాహనంపైకి అనుమతి నిరాకరించారు. నేతలు, అధికారుల కోసం పర్యాటకశాఖకు చెందిన బోధసిరి బోటును ఏర్పాటు చేశారు. ప్రజా ప్రతి నిధులకు దేవ స్థానం ఘాట్ పాసులను జారీ చేసింది. హంస వాహనంపైకి అనుమతి లేక పోవడంపై దేవస్థానం చైర్మన్, సభ్యులు అసంతృప్తి వ్యక్తం చేశారు. తనను హంసవాహనం ఎక్కించాలని వెల్లంపల్లి పట్టుబట్టారు. తాను హంసవాహనం మాత్రమే ఎక్కుతానని అలకబూనారు. హంసవాహనం పైకి అనుమతి లేకపోవడంతో సమాచారశాఖ జారీ చేసిన ఘాట్ పాసులను అక్కర్లేదు.. ఇవేం చేసుకోవాలి' అంటూ ఈవో ఆఫీసుకు తిప్పి పంపేశారు.

### మేం పూజారులమా: కొట్టు

ఉదయం నుంచి చోటుచేసుకున్న ఈ వ్యవహారంపై మంత్రి కొట్టు స్పందించారు. హంస వాహనంలో నదీ విహారానికి వీఐపీలకు ప్రవేశం లేదు అనే విషయాన్ని ఆయన గుర్తు చేశారు. 31 మంది మాత్రమే హంస వాహనంలోకి అనుమతి ఉంటుందని.. ఇందులో పండితులు, అర్చకులు, పరిచారికులకు మాత్రమే ఉంటారన్నారు. 'మేమేమైనా పూజారులమా హంస వాహనం ఎక్కడానికి..' అని వెల్లంపల్లికి స్ట్రాంగ్ కౌంటరిచ్చినట్లుగా మంత్రి కొట్టు మాట్లాడారు. ఈ దసరా వేడుకల్లో మంత్రి, అధికారుల తీరు వివాదాస్పదంగా మారింది. తెప్పోత్సవం ముగియకుండా మధ్యలోనే మంత్రి కొట్టు, దుర్గ గుడి చైర్మన్ కర్నాటి రాంబాబు వెళ్లిపోయారు. మంత్రి, చైర్మన్ తీరుపై పలువురు భక్తులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమం పూర్తవకుండా వెళ్లిపోవడం బాధ్యతారాహిత్యమంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# చంద్రబాబుపై ఎందుకంత కక్షసాధింపు?

ప్రతి పక్ష నాయకుడు చంద్రబాబు అక్రమ అరెస్టును తట్టుకోలేక తల్లడిల్లి మృతి చెందిన కుటుంభాలను పరామర్శించి, అరాచక, విశృంఖల పాలనను ఎండగట్టేందుకు ఎన్నడూ గడపదాటని నారాభువనేశ్వరి గారు నిజం గెలవాలి పేరుతో ప్రజల ముందుకు వస్తున్నారు. భువనేశ్వరి చేపట్టిన ధర్మ పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగ స్వాములు కావాలి. మచ్చలేని ప్రజా నాయకుడు కోసం ప్రజలు గొంతెత్తి నిజాన్ని గెలిపించాలి. కుట్రల పై, అధర్మం పై వెలుగెత్తాలి. కారు చీకట్లలోను కర్తవ్య పాలన చేసి అందరి కోసం ఒక్కడై నిలిచిన నాయకుడి కోసం అందరూ అండగా నిలవాల్సిన తరుణమిది. నిరంకుశ సంకేళ్లనుండి రాష్ట్రాన్ని రక్షించుకోవడానికి ప్రజలు ముందుకు రావాలి.కక్ష పూరిత కుట్ర కేసులో చంద్రబాబుని ఇరికించారు. ఎటువంటి ఆధారాలు చూపకుండా అక్రమాలు చేసినట్లు కేసు బనాయించారు. స్కిల్ కేసు చరిత్ర ఎన్ని మలుపులు తిరిగిందో చూస్తేనే జగన్ ప్రభుత్వ దురుద్దేశం అర్థం అవుతుంది. కల్పిత ఆధారాల మీదనే చంద్రబాబుపై కేసు నమోదు అయింది. ఎటువంటి నేర చరిత్ర లేని వ్యక్తి పాలకుల అవినీతిని ప్రశ్నించడం రుచించక కక్ష సాధింపులో భాగంగానే జైలులో నిర్బంధించి వేదిస్తున్నారు. అయన స్వరం వినిపించకుండా చెయ్యడానికే జైలులో ధంధించారని అర్థం అవుతుంది. అయన ఎప్పుడు ఏ నేరం చెయ్యరు. గతంలోనూ చంద్రబాబుపై అనేక కేసులు పెట్టారు, అనేక విచారణలు వేశారు. కానీ ఏ ఒక్క కేసులో నేరం చేసినట్లు రుజువు చేయలేక పోయ్యారు. స్కిల్ కేసు లోనూ ఒక్క ఆధారం చూపకుండా కావాలని వ్యవస్థలను గుప్పెట పట్టి జైలు నుండి బయటకు రాకుండా మేనేజ్ చేస్తూ ఆయన విలువైన సమయాన్ని వృదాచెయ్యడంతో పాటు అయన ఆరోగ్యాన్ని దెబ్బ తీస్తున్నారు. అధికారాన్ని ఉపయోగించి చంద్రబాబును రాచి రంపాన పెడుతున్నారు. కక్ష రాజకీయానికి బలై జైలులో మగ్గాల్సిన పరిస్థితి తెచ్చారు నరరూప రాక్షసులు. రాష్ట్రాన్ని మానవ మృగాలు పాలిస్తున్నాయి.కానీ రాక్షసత్వం మరెంతో కాలం చెల్లదు ప్రజాగ్రహం పోటెత్తిన నాడు ఎంతటి నియంతలైనా తుడిచి పెట్టుకు పోవాల్సిందే.

దుష్టులు, దుర్మార్గులు పాలనలో నీతి, నిజాయితీ, న్యాయాలకు చోటు లేదు. అరాచకం, దౌర్జన్యం, విశృంఖలత రాజ్యమేలుతుంది. ఈ అరాచకుల పీడ ఎప్పుడు విరగడ అవుతుందా అని ప్రజలు వేయి కళ్ళతో ఎదురు చూస్తున్నారు. ప్రశ్నించిన ప్రజలకు సంకెళ్ళు సమాదానం, జైళ్ళు ఆశ్రమాలు అవుతున్నాయి. కంసుడు కూడా తన దుష్ట పాలనతో ఎందరో ప్రజలను మట్టు పెట్టాడు. తనను ఎదిరించిన వారిని అంతం చేశాడు. చివరికి తనసోదరి దేవకిని కూడా వేదించాడు. శిశు పాలుడు నూరు తప్పులు చేసి శ్రీకృష్ణుడు ఆగ్రహానికి గురై సుదర్శన చక్రానికి ఆహుతై మరణించాడు. ఇలా ప్రాచీన పురాణా ఇతి హసాలలోఎందరో దుష్టులు జగన్ వలె దుష్ట పాలన చేసి చరిత్ర హీనులుగా మిగిలిపోయ్యారు. రాజనీతికి, దర్మానికి, మానవత్వానికి చోటు ఇవ్వని పాలకులకు కాలాంతంలో పతనం తప్పదు. అధికారం కొరకు అతి వినయాన్ని ప్రదర్శించి, రాక్షస రూపాన్ని దాచిపెట్టి అధికార పీటం ఎక్కి దుష్టపాలన చేస్తున్నారు. ఇలాంటి దుష్టులకు అధికారం ఇవ్వడంతో సమాజం ఎన్నో అగచాట్లకు గురి అవుతుంది. స్వార్ధ రహిత పాలన చంద్రబాబు విధానం,సమాజ అభివృద్ధి ఆయన సిద్దాంతం, సమ సమాజ స్థాపన ఆయన ఆశయం, పేదరికంలేని సమాజం చూడాలని అయన అభిమతం. అటువంటి నాయకుడిని కక్ష సాధించడంకోసం ఈ విధంగా వేధిస్తున్నారు. స్కిల్ డెవలప్ మెంట్ కేసులో 37 మందిపై కేసు నమోదుచేయగా 36 మంది బెయిల్పై బయట వున్నారు. 37వ వ్యక్తి చంద్రబాబు మాత్రం 46 రోజులుగా జైలులో వున్నారు. ఇది కచ్చితంగా రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి జైలులో వుంచినట్లు అందరికీ అర్థం అవుతుంది. చంద్రబాబు ఒక నీతి శిఖరం. తన 45ఏళ్ల రాజకీయ జీవితం ప్రజలకే అంకితం చేసిన మహానాయకుడు చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసి జైలు పాలు చేశారు దుర్మార్గపు పాలకులు. ప్రజల పక్షాన పోరాడుతున్న చంద్రబాబుపై ఒక్క అధారం చూపకుండా అక్రమంగా అరెస్టుచేసి దండుకొన్న పాపిష్టి డబ్బుతో వ్యవస్థలను మేనేజ్ చేసి 46 రోజులుగా జైలులో వుంచారు.

చంద్రబాబు అరెస్టు విషయంలో రాజకీయ కక్ష లేదని ఎవ్వరు చెప్పడం లేదు. పెద్ద కుట్రలో భాగంగా జరిగిన అరెస్టు అంటున్నారు ప్రజలు. చంద్రబాబును రాజకీయంగా ఎదుర్కొలేక కుట్ర పన్ని అరెస్టు చేశారు. చంద్రబాబు అరెస్టులో ఎవరు అవునన్నా, కాదన్నా మూడు రాజకీయపార్టీల పాత్ర స్పష్టంగా వుంది. అయన ఏ తప్పు చేయరు, ఎవ్వరిని తెలిసి తప్పు చెయ్యనివ్వరు. చంద్రబాబుకు ప్రజలంటే బయం. అందుకే అయన పాలనలో ప్రజలకు జవాబు దారీగా వుంటారు. అటువంటి నాయకుడిని అరెస్ట్ చెయ్యడం దుర్మార్గమైన చర్య. స్కిల్ కేసులో అవినీతి జరిగినట్లు 46 రోజులు అయినా అధారాలు చూపలేకపోతున్నారు. చంద్రబాబు అరెస్టుపై ప్రజాస్వామ్యవాదులు నోరు విప్పాల్సి వుంది. తప్పుచేయకుండా జైలులో మగ్గుతున్న చంద్రబాబు వయుస్సు, ఆరోగ్య రీత్యా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి స్పందించాల్సిన అవసరం వుంది. స్కిల్ డెవలప్ మెంట్లో అవినీతి జరిగింది అని కనీసం నోటీసులు ఇవ్వకుండా, వారి వాదన వినకుండా, ఏసిబి కోర్టులో సిఐడి చంద్రబాబుకు ఏరూపంలో డబ్బులు అందినట్లు, ఆధారాలు చూపకుండా ఏకపక్షంగా సిఐడి వ్యవహరించిన తీరు దారుణం. 14 ఏళ్ళు ముఖ్యమంత్రిగా పని చేసిన వ్యక్తిపై అభియోగాలు మోపేటప్పుడు అందుకు తగ్గ విశ్వసనీయ ఆధారాలు చూప కుండా పోలీసులు చంద్రబాబును అరెస్టు చెయ్యడం అత్యంత దుర్మార్గం. అధారాలు చూపకుండా చంద్రబాబుని రిమాండ్ పంపారు. న్యాయవ్యవస్థ కూడా దారుణంగా వ్యవహరిస్తున్నది. ఎటువంటి ఆధారాలు చూపక పోయినా తప్పుడు కేసు పెట్టి చంద్రబాబుని దారుణంగా ఇరికించారు. చంద్రబాబు అరెస్టు న్యాయవ్యవస్థలో వున్నలోపాలను బయట పెట్టింది.వివేకానందరెడ్డి హత్య కేసులో అవినాష్‌రెడ్డికి బెయిల్ ఎలా దొరికింది?కోడి కత్తి కేసులో నిందితుడు అయిదేళ్లుగా జైలులో ఎందుకు మగ్గుతున్నాడు? తన డ్రైవర్‌ను హత్యచేసి శవాన్ని డోర్ డెలివరీ చేసిన ఎమ్మెల్సీ అనంతబాబుకు ఎలా బెయిల్ వచ్చింది? అదే న్యాయం కోడికత్తి నిందితుడు అయిదేళ్లు అయినా శ్రీనివాస్‌కి ఎందుకు దక్కలేదు. అర్ణబ్ గోస్వామిని అరెస్టు చేస్తే సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ ఒక్క రోజు జైలులో వున్నా అతని స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు హరించినట్లే అని అతనిని వెంటనే బెయిల్ పై విడుదల చేసారు. కానీ ఏ నేరం చెయ్య కుండా, ఏ ఆధారం చూపకుండా 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పని చేసిన చంద్రబాబుని నెల రోజులుగా బంధించగలిగే వ్యవస్థ పని చేస్తుంది. అర్ణబ్ గోస్వామికి దక్కిన సత్వర న్యాయం 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగాపని చేసిన చంద్రబాబు దక్కలేదంటే వ్యవస్థలను ఎంత మ్యానేజ్ చేస్తున్నారో అర్థం అవుతుంది. పలుకుబడి ఉపయోగించి వ్యవస్థలను తమ తాబే దారులుగా మారుస్తున్నారు. చట్టం ముందు అందరు సమానులే అయినప్పుడు కొందరికి న్యాయం సత్వరం దొరకడం, మరికొందరు విషయంలో అలస్యం ఎందుకు అవుతుంది? వేలకోట్ల దోపిడీ చేసి, డజన్ల కొద్దీ చార్జి షీట్లు వెయ్యబడి పదేళ్లుగా బెయిల్ పై వున్నా సాకులు మీద సాకులు చెబుతూ వాయిదాలకు వెళ్లకుండా తప్పించుకు తిరుగుతున్నా చట్టాలు వారికి వర్తించవు. అలాంటివారికి చట్టాలు చుట్టాలుగా మారుతున్నాయి.

ఏపీలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు. అధికార దుర్వినియోగం చేసి చంద్రబాబును అన్యాయంగా అరెస్టు చేశారు. చంద్రబాబు 45 ఏళ్ల రాజకీయ చరిత్రలో తన జీవితాన్ని దారపోశారు, ఎన్నడూ అవినీతి మరక అంటని చంద్రబాబుకి అవినీతి మరక అంటించాలని చూస్తున్నాడు ఈ సీచపు, ఆర్థిక వుగ్రవాది జగన్ రెడ్డి.చంద్రబాబును అవినీతి పరుడుగా, శత్రువుగా పరిగణిస్తూ ఆయనపై పగ, ప్రతీకారంతో రగిలి పోతూ అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేయించి తన కక్ష తీర్చుకొన్నాడు.ప్రపంచ ప్రజలకు కూడా తన సమున్నత వ్యక్తిత్వంతో తన విలక్షణ వ్యవహార శైలితో. ఆధునికతకు, వాస్తవికతకు, అంతర్జాతీయ కరణకు ప్రతిబింబం చంద్రబాబు. అయన తెచ్చిన సంస్కరణలు అంతర్జాతీయంగా, ప్రతిష్ట తెచ్చి పెట్టాయి. సంస్కరణలు అమలులో ఆధునిక రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌కు ప్రపంచ పటంలో ఆయన తెచ్చిన గుర్తింపును, ఆయన పాలనను ఇప్పుడు ప్రజలు ప్రధానంగా చెప్పుకొంటున్నారు.

అధునిక రాష్ట్రంగా అంధ్రప్రదేశ్‌కు చంద్రబాబు అంతర్జాతీయ గౌరవం తెచ్చారు. టెక్నాలజీకి, ఐటీకి పెద్ద పీటవెయ్యడం, విద్య, విజ్ఞానాల కేంద్రంగా హైదరాబాద్ నగర రూపురేఖలు మారడానికి ఆయన దూరదృష్టి ఫలితమే. సిద్ధాంతాలను, ఆర్థిక విధానాలను, అభివృద్ధి రాజకీయాలను నమ్ముకున్న దేశస్థాయి నేతలలో అగ్రగణ్యుడు చంద్రబాబు. తన వినూత్న విధానాలతో, కార్యక్రమాలతో, విలువలతోకూడిన రాజకీయాలతో రాష్ట్ర ప్రయోజనాలు కాపాడటానికి, రాష్ట్రాన్ని ప్రత్యేక స్థానంలో నిలబెట్టడానికి నిరంతరం శ్రమించారు. చంద్రబాబు అక్రమ కేసులో జైలుకు వెళ్లిన తరవాత అయన గొప్పతనం బయటపడింది. అయన రాష్ట్రానికి చేసిన మేళ్లు బయటకి వస్తున్నాయి. చంద్రబాబుపై అవినీతి ముద్ర వెయ్యాలని చూస్తే ఆయన చేసిన అభివృద్ధి బయటకు వచ్చింది. ఐటీ ఫలితాలు అనుభవించే లక్షల మంది వారి గుండెలలో చంద్రబాబు కృషి ఏంతో దాగి వుంది. ఐటీ రంగంలో ఉద్యోగాలు పొంది అత్యున్నత జీవన ప్రమాణాలతో జీవిస్తున్న లక్షలాది మంది యువతీ యువకులు వీధుల్లోకి వచ్చి చంద్రబాబు తమకు చేసిన మేలు గురించి గొప్పగా, గర్వంగా చెప్పడం విశేషం. నీ కోసం మేము వున్నాము అంటూ ఐటీ ఉద్యోగులు గర్జిస్తున్నారు. జగన్‌రెడ్డి ప్రేరేపిత పక్షపాత అన్యాయమైన అరెస్టుకి దారి తీసింది. దాని వల్ల నిర్దోషి శిక్ష అనుభవించాల్సివచ్చింది. నేరస్తులు రాజ్యాలు ఎలుతూ నీతిమంతులను జైళ్లకు పంపుతున్నారు.

## హైదరాబాద్‌కు తలమానికంగా హైటెక్ సిటీ

- 25 ఏళ్లు పూర్తయిన సందర్భంగా హైదరాబాదులో సిల్వర్ జూబ్లీ వేడుకలు
- చంద్రబాబు చిత్రంతో ఉన్న లోగో ఆవిష్కరణ
- లోగోను ఆవిష్కరించిన ఏపీ జైళ్ల శాఖ మాజీ డీజీ గోపీనాథరెడ్డి
- హైదరాబాద్ అభివృద్ధికి చంద్రబాబే పునాది వేశారని వెల్లడి

హైదరాబాద్: హైదరాబాద్‌కే తలమానికంగా నిలిచే హైటెక్ సిటీకి పాతికేళ్లు నిండాయి. హైదరాబాద్‌కు ఐటీ నగరంగా గుర్తింపు వచ్చిందంటే ఈ హైటెక్ సిటీనే కారణం. హైటెక్ సిటీ నిర్మాణం పూర్తి చేసుకుని 25 ఏళ్లు పూర్తయిన నేపథ్యంలో, సిల్వర్ జూబ్లీ వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా హైటెక్ సిటీ రూపకర్త చంద్రబాబునాయుడు ముఖచిత్రంతో ఉన్న లోగోను ఆవిష్కరించారు. హైటెక్ సిటీ కోసం చంద్రబాబు చేసిన కృషిని ఐటీ ఉద్యోగులు, నిపుణులు వేనోళ్ల కీర్తించారు. కాగా, చంద్రబాబు లోగోను ఆవిష్కరించిన అనంతరం ఏపీ జైళ్ల శాఖ మాజీ డీజీ గోపీనాథరెడ్డి మాట్లాడుతూ... హైదరాబాద్ ఈ స్థాయిలో ఉందన్నా, అభివృద్ధి చెందిన అంతర్జాతీయస్థాయి నగరంగా రూపుదిద్దుకుందన్నా అందుకు చంద్రబాబే కారణమని కొనియాడారు. ప్రపంచంలోనే ఒక విశిష్ట నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దాలని చంద్రబాబు తపించారని వెల్లడించారు. పాతికేళ్ల కిందట చంద్రబాబుతో పాటు మైక్రోసాఫ్ట్ అధినేత బిల్ గేట్స్ ను కలిసినవారిలో తాను కూడా ఉన్నానని గోపీనాథరెడ్డి గుర్తుచేసుకున్నారు. మొదట్లోనే మైక్రోసాఫ్ట్ వంటి అగ్రగామి సంస్థ హైదరాబాద్



రావడంతో, మిగతా ప్రముఖ సంస్థలు కూడా హైదరాబాద్ వచ్చాయని ఆయన వివరించారు. రాముడు అంతటి మహనీయుడికే కష్టాలు వచ్చాయని, ఇవాళ అన్ని రంగాలకు చెందిన వారు చంద్రబాబుకు సంఘీభావం ప్రకటిస్తుండడం హర్షణీయం అని పేర్కొన్నారు.

## వైసీపీ సైకో పాలకులు భస్మం అయిపోవటం ఖాయం

**గుంటూరులో జగణాసుర కటౌట్ దహనం చేపట్టిన తెలుగుయువత**

గుంటూరు(చైతన్యరథం): తెలుగుదేశంపార్టీ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా నారా చంద్రబాబు నాయుడుపై పెట్టిన అక్రమ కేసులను ఖండిస్తూ గుంటూరు జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో జిల్లా తెలుగు యువత అధ్యక్షులు రావిపాటి సాయికృష్ణ ఆధ్వర్యంలో యువనేత నారా లోకేష్ ఆదేశాల మేరకు జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు తెనాలి శ్రావణ్‌కుమార్‌తో మ తెలుగుయువత నాయకులతో కలిసి విజయదశమి సందర్భంగా "దేశం చేస్తుంది రావణ దహనం- మనం చేద్దాం జగనసుర దహనం "పేరుతో భారీ రావణ జగణాసుర కటౌట్ దహనం చేశారు. సైకో పోవాలి ప్లకార్డుల దహనం చేసి తమ నిరసనను తెలిపారు.



# ఏపీ హేట్స్ జగన్.. ఎందుకంటే..!

అమరావతి, చైతన్యరథం: మద్యం వల్ల కుటుంబాలు కునారిల్లిపోతున్నాయని, మహిళల మంగళ్యాలు తెగిపోతున్నాయని, తాను అధికారంలోకి వస్తే దశలవారీగా మద్యపాన నిషేధం చేస్తానని జగన్‌రెడ్డి ఎన్నికల ముందు ప్రజలకు హామీనిచ్చారు. ఇది నిజమేనని ప్రజలు నమ్మారు. తీరా గెలిచిన తర్వాత సిఎం జగన్‌రెడ్డి ప్రజలను నిలువునా ముంచారు. మద్యపాన నిషేధంపై ఆశలతో ఓట్లేసిన మహిళలకు తీరని అన్యాయం చేశారు. తన అక్రమార్జన కోసం ప్రజలకు నాసిరకం మద్యం తప్ప మరో ప్రత్యామ్నయం ప్రజలకు లేకుండా చేశారు. దశల వారీగా మద్యపాన నిషేధం మాట అలాఉంచి మద్యం అమ్మకాలను మరింతగా పెంచారు. బెల్ట్ షాపు లేని ఊరు లేదు. ఒక్కో ఊరులో రెండు లేదా మూడు బెల్ట్‌షాపులు. విచ్చలవిడిగా నాసిరకం మద్యం ప్రజల చేత తాగిస్తున్నారు. నాసిరకం మద్యం దుష్పరిణామాలపైన, మద్యం వ్యాపారంలో జగన్‌రెడ్డి అక్రమార్జన వివరాలను వెల్లడిస్తూ టిడిపి ఏపీ హేట్స్ జగన్ అనే పుస్తకాన్ని విడుదల చేసింది. ఆ పుస్తకంలో జగన్‌రెడ్డి మద్యం విధానం కారణంగా ప్రజలకు జరుగుతున్న నష్టాన్ని గణంకాలతో సహా వివరించారు.

## నాసిరకం మద్యంతో 30 వేల మహిళల మాంగల్యాలు తెంచారు

### మద్యంలో లక్ష కోట్లు కమిషన్ కొట్టేసిన తాడేపల్లి ప్యాలెస్

- 52 నెలల జగన్‌రెడ్డి పాలనలో నాసిరకం మద్యం త్రాగి సుమారు 35 లక్షల మంది రోగాల బారిన పడ్డారు. అందులో 30 వేల మందికి పైగా ప్రాణాలు కోల్పోయి వారి భార్యల మాంగల్యాలు మంటకలిశాయి. మద్యం ముడుపులు లక్ష కోట్లు జగన్‌రెడ్డి ఇంటికి చేరాయి.

### ఎ) గుంటూరు జిల్లా కేంద్ర గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ (జీజీహెచ్) మద్యం రోగులు

| సంవత్సరం | రోగులు |
|---|---|
| 2020 | 4,800 |
| 2021 | 6,000 |
| 2022 | 9,600 |
| 2023 | 10,000 |

| | |
|---|---|
| పై లెక్కల ప్రకారం 20 జిల్లా కేంద్రాల ప్రభుత్వ ఆసుపత్రుల్లో చేరుతున్న మద్యం రోగులు | 15 లక్షల మంది |
| 56 ఏరియా ఆసుపత్రులు (సీహెచ్‌సి) నియోజకవర్గాల్లో | 10 లక్షల మంది |
| 1,684 ప్రైమరీ హెల్త్ సెంటర్లు (పీహెచ్‌సి) (అర్బన్+రూరల్) | |
| – రాష్ట్రంలో వున్న 2,020 ప్రైవేట్ ఆసుపత్రులలో | 10 లక్షల మంది |
| **మొత్తం** | **35 లక్షల మంది** |

జగన్‌రెడ్డి నాసిరకం మద్యం రాష్ట్రంలో సుమారు కోటి మంది త్రాగుతున్నారు. అందులో 35 లక్షలమందికి పైగా రోగాల బారిన పడుతున్నారు. వైద్య ఖర్చులు లక్ష రూపాయలకు పైగా పెరిగి కుటుంబాలు అప్పుల పాలవుతున్నాయి.

### బి) మద్యం మరణాలు

- ఒక్క విశాఖ కేజీహెచ్ హాస్పిటల్‌లో 2021 జులై నుంచి 2022 జూన్ మధ్య ఒక్క ఏడాదిలోనే వారానికి ఇద్దరు మద్యం రోగులు చనిపోతున్నారని ఆసుపత్రి సిబ్బంది చెబుతున్నారు. ఈ లెక్కన నెలకు 8 మంది, సంవత్సరానికి 96 మంది ఒక్క ఆసుపత్రిలోనే చనిపోతున్నారు.

- పై లెక్క ప్రకారం 20 జిల్లా కేంద్ర ప్రభుత్వాసుపత్రులలో మద్యం మరణాలు .............. 1,920
  ఏరియా ఆసుపత్రులలో............................................................................ 5,376
  117 పీహెచ్‌సీలలో ............................................................................ 11,232
  2020 ప్రయివేటు ఆసుపత్రుల్లో.............................................................. 10,000
  డ్రగ్స్+గంజాయి+నాటు సారా మరణాలు (ఉదా. జంగారెడ్డిగూడెం)...................... 2,200
  **మొత్తం .................................. 30,728**

# ఏపీ హేట్స్ జగన్.. ఎందుకంటే..!

చైతన్యరథం: నాణ్యమైన కరెంట్ సరఫరా చేస్తామని, ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం మోపబోమని ఎన్నికలకు హామీనిచ్చిన జగన్ రెడ్డి ఆ తర్వాత మాట తప్పారు.మడమ తిప్పారు. ప్రజలకు విద్యుత్ ఛార్జీల వాతలు పెట్టారు. ఈ నాలుగేళ్ల కాలంలో ఒకటికాదు రెండు కాదు ఏకంగా తొమ్మిది సార్లు కరెంట్ ఛార్జీలు తెలిపారు. ప్రజలపై ఎప్పుడూ కనీవినీ ఎరుగని రీతిలో ఈ నాలుగేళ్ల కాలంలో దాదాపు 25 వేల కోట్ల రూపాయల భారం మోపారు. ప్రజలకు ఒక్కొక్కరి విద్యుత్ ఛార్జీలు తడిసి మోపెడవుతున్నాయి. గతంలో రెండు వందల కరెంట్ బిల్లు వచ్చేవాళ్లకు ఇప్పుడు డబుల్ కాగా, ఐదు వందల పైన కరెంట్ బిల్లు వచ్చే దాదాపు మూడు రెట్ల భారం పెరిగింది. టీడీపీ విడుదల చేసిన ఏపీ హేట్స్ జగన్ పుస్తకంలో ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం ఎలా మోపారు, విద్యుత్ రంగంలోనూ జగన్ రెడ్డి దోపిడీ ఎలా సాగిందనేది అంకెలతో సహా వివరించారు.

## విద్యుత్ ఛార్జీల బాదుడు రూ.64,388 కోట్లు

| సంఖ్య | సంవత్సరం | విషయము | విద్యుత్ భారం |
|---|---|---|---|
| 1 | Feb-2020 | 500 యూనిట్లు దాటిని వారిపై 90 పైసల పెంపుతో | రూ.1,300 కోట్లు |
| 2 | May-2020 | స్లాబులు మార్పుతో | రూ.1,500 కోట్లు |
| 3 | Apr-2021 | కిలో వాట్ కి రూ.10 పెంచడంతో | రూ.3,542 కోట్లు |
| 4 | 2014-19 | ట్రూఅప్ ఛార్జుల పేరుతో | రూ.3,669 కోట్లు |
| 5 | Apr 2022 | స్లాబులు కుదించే పేరుతో | రూ.3,900 కోట్లు |
| 6 | 2022 | ఫ్యూయల్ అండ్ పవర్ పర్చేజ్ కాస్ట్ పేరుతో | రూ.700 కోట్లు |
| 7 | 2021-22 | విద్యుత్ కొనుగోళ్ల సర్దుబాటు పేరుతో | రూ.3082 కోట్లు |
| 8 | May 2022 | ఫ్యూయల్ అండ్ పర్చేజ్ కాస్ట్ అడ్జెస్ట్ మెంట్ | రూ. 400 కోట్లు |
| 9 | 2022-23 | ట్రూ అప్ ఛార్జీల పేరుతో<br>(2023లో మోపబోతున్న భారం) | రూ.7,200 కోట్లు |
| | | మొత్తం | రూ.25,193 కోట్లు |
| | | పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా తెచ్చిన అప్పులు | రూ.36,261కోట్లు |
| | | హిందుజాకు చెల్లించేందుకు తెచ్చిన అప్పు | రూ.2,834 కోట్లు |
| | | మొత్తం భారాలు | రూ.64,388 కోట్లు |

## విద్యుత్‌లో జగన్‌రెడ్డి లూటీ రూ.15 వేల కోట్లు

- రూ.60 వేల ట్రాన్స్ ఫార్మర్ ని రూ.1.30,000కు కొనుగోలు
- హైదరాబాదులో హిందూజా నుంచి 11 ఎకరాలు కొట్టేసి క్విడ్‌ప్రోకోగా ఆ కంపెనీకి రూ.1,000 కోట్లకు పైగా విద్యుత్ సంస్థల నిధులు తరలింపు.
- రూ.15 వేల విలువైన స్మార్ట్ మీటర్‌ను రూ.36 వేలకు కొనుగోలు
- బినామీ కంపెనీల నుంచి నాసిరకం విద్యుత్ పరికరాలు కొనుగోలు-విద్యుత్ బ్రేక్‌డౌన్‌లు
- కమీషన్ల కోసం బహిరంగ మార్కెట్‌లో సుమారు ు రూ. 15 వేల కోట్లకు విద్యుత్ కొనుగోళ్లు - ప్రభుత్వ విద్యుత్ సంస్థల్ని నిర్లక్ష్యం
- బినామీలకు రూ.2.2 లక్షల కోట్ల విద్యుత్ కాంట్రాక్టులు కట్టబెట్టారు.
- స్మార్ట్ మీటర్లు, విద్యుత్ పరికరాల కొనుగోళ్లలో రూ.15 వేల కోట్లు తాడేపల్లి ప్యాలెస్ కొట్టేసింది.
- మోటార్లకు మీటర్లు పెడుతూ రైతు మెడకు ఉరితాళ్లు బిగిస్తున్నారు.

# టీడీపీలో చేరిన పలువురు వైసీపీ కార్యకర్తలు



చీరాల (చైతన్యరథం): టీడీపీతోనే ప్రతి పేదవాడికి న్యాయం జరుగుతోందని, వైసీపీ నాలుగున్నరేళ్ల పాలనలో పేదవాడిని పిక్కుతినడమే లక్ష్యంగా సాగుతోందని నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఎం.ఎం. కొండయ్య పేర్కొన్నారు. పేదలపై అధిక భారం మోపి ప్రజల్ని ఇబ్బందులకు గురి చేస్తున్న వైసీపీని ఈ రాష్ట్రం నుంచి తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వైసీపీకి చెందిన పలువురు కార్యకర్తలు సోమవారం టీడీపీలో చేరారు. వారికి కొండయ్య పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. తోటవారిపాలెం గ్రామ పంచా యతీ పెదపాలెం గ్రామస్తులు ఈ వైసీపీ ప్రభుత్వంలో ప్రజలు జీవనస్థితిగతులు అధ్వానంగా ఉంటు న్నాయని, బతకలేని పరిస్థితులు దాపురిస్తున్నాయని అన్నారు. టీడీపీ ప్రభుత్వం వస్తేనే బడుగు జీవులకు బతుకుదెరువు ఉంటుందన్నారు. చంద్రబాబును అక్రమ కేసుల్లో ఇరికించి అరెస్టు చేసి ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. అక్రమ కేసుల నుంచి చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### బాబు ష్యూరిటీ, భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమాలను విజయవంతం చేయాలి

## శ్రేణులకు కోవెలమూడి రవీంద్ర పిలుపు



గుంటూరు (చైతన్యరథం): టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు తరువాత జరిగిన రాష్ట్ర సర్వసభ్య సమావేశంలో నారా లోకేష్ ఆదేశాల మేరకు బాబు షూరిటీ, భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమాన్ని తిరిగి ప్రారంభిస్తున్నట్లు దీనిని పార్టీ శ్రేణులు విజయవంతం చేయాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ కోవెలమూడి రవీంద్ర కోరారు. ఆదివారం జిల్లా టీడీపీ కార్యాలయంలో 18,19,20,21,22, 23,24,25,28,29, 30,31 డివిజన్‌ల అధ్యక్షులు మరియు కార్యవర్గ సభ్యులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌ఛార్జ్‌లు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కోవెలమూడి రవీంద్ర మాట్లాడుతూ.. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని, నాలుగేళ్లలో వైసీపీ ప్రభుత్వం ప్రజలకు చేసిన మోసాన్ని, ధరల పెరుగుదల తదితర అంశాలను ప్రజలకు వివరించాలన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు విడుదల చేసిన మినీ మేనిఫేస్టోలోని అంశాలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు సింహాద్రి కనకాచారి, ఉప్పుతల సాంబ, రాళ్లబండి రామరాజు, తన్నీరు కృష్ణ, రబ్బాని, చిన్నమస్తాన్ వలి, నాగూర్, లాం వర్ధన్ రావు, గాలం వెంకటేశ్వర్లు, ఏపీ యాదవ్, సుభాని, దాసరి రమణ, మొహమ్మద్ రఫీ, కసుకుర్తి హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక న్యాయం గురించి మాట్లాడే హక్కు వైకాపాకు లేదు: ప్రత్తిపాటి



చిలకలూరిపేట (చైతన్యరథం): రాష్ట్రంలో సకల వర్గాల ప్రజల్ని నిలువునా మోసం చేసిన వైకాపాకు అసలు సామాజిక న్యాయయాత్రలు చేపట్టే నైతికహక్కు ఎక్కడిదని మాజీమంత్రి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు ప్రశ్నించారు. ప్రచారంలో పేరుకు మాత్రం నా ఎస్సీలు, ఎస్టీలు, నా బీసీలు, కానీ వైసీపీ ప్రభుత్వంలో పదవులన్నీ దక్కేది ఎవరికో, అధికారం, ఆధిపత్యం ఎవరి చేతుల్లో ఉంటుందో బహిరంగ రహస్యమే. అలాంటప్పుడు ఇంకా ఎవర్ని మోసం చేయడానికి, ఎవర్ని మభ్యపెట్టడానికి ఈ దొంగనాటకాలన్నీ అని మండిపడ్డారు. ఇంకా అంతగా యాత్రలు చేపట్టాలి అనుకుంటే ముందుగా అబ్దుల్ సలాం కుటుంబం సామూహిక ఆత్మహత్యకు బాధ్యులు ఎవరో తేల్చండి. డ్రైవర్ సుబ్రహ్మణ్యాన్ని అన్యాయంగా చంపి డోర్ డెలివరీ చేసిన ఎమ్మెల్సీ అనంతబాబును తిరిగి జైలుకు పంపి ఆ కుటుంబానికి కాస్తయినా సాంత్వన చేకూర్చాలన్నారు. జగన్‌ను ముఖ్యమంత్రి చేయడం కోసం అన్యాయంగా జైల్లో మగ్గిపోతున్న కోడికత్తి శ్రీనుకు బెయిల్ ఇప్పించండి. 56 బీసీ కార్పొరేషన్ల ద్వారా ఎంతమందికి ఏం మేలు చేశారో చెప్పి అప్పుడు వైసీపీ నేతలు సామాజిక న్యాయయాత్రలు చేయాలని అభిప్రాయపడ్డారు. చిలకలూరిపేటలోని క్యాంపు కార్యాలయంలో ఆదివారం ప్రత్తిపాటి మీడియాతో మాట్లాడారు. భువనేశ్వరమ్మ, లోకేశ్ పార్టీ కార్యక్రమాల గురించి అధికార పార్టీకి అంత ఉలుకు ఎందుకన్నారు. తెలుగుదేశం పార్టీ సంస్థాగతం నిర్మాణం, సంక్షోభంలోనూ నాయకులు, శ్రేణులు నిలబడిన తీరు చూసి మీకు కలిగితే ఆ విషయాన్ని నేరుగా ఒప్పుకోండి. అంతేకానీ మా అధినాయకత్వం చేపట్టే కార్యక్రమాల గురించి మీకు ఎందుకు? చంద్రబాబు లాంటి మచ్చలేని నాయకుడిని అక్రమకేసులు పెట్టి వేధిస్తున్నారు. 73 ఏళ్ల వయసులో 45 రోజులకు పైగా జైల్లో ఉంచి రాక్షస ఆనందం పొందుతున్నారు. ఆయన ఆరోగ్యం దెబ్బతీసి ప్రాణాలు తీయాలని కుట్రలు పనుతున్నారు. చివరకు హెల్త్ బులిటెన్‌లో కూడా నిజాలు దాస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కోట్లాదిమంది చంద్రబాబు అభిమానులు ఆవేదన చెందుతున్నారు. ఆందోళనలో ఉన్నారు. తమ సొంత ఇంటి పెద్దకే కష్టం వచ్చింది అనుకుని కన్నీళ్లు పెట్టుకుంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఆ చంద్రబాబు సతీమణిగా, పార్టీ అధిష్ఠానం ప్రతినిధి భువనేశ్వరమ్మ పరామర్శలకు వెళ్లనున్నారంటే వైకాపా నాయకులు ఎందుకు అంత ఉలిక్కి పడుతున్నారు? చంద్రబాబు అతిత్వరలో మీ నిర్బంధాల నుంచి నిండు చంద్రుడిలా బయటకు రావడం ఖాయమన్నారు. ఇంతలోపు భువనేశ్వరమ్మ, లోకేశ్ చేపట్టబోయే యాత్ర, కార్యక్రమాలు రాష్ట్రంలో వైకాపాకు పాడికట్టే సన్నాహాలను వేగవంతం చేయడం ఖాయమని వ్యాఖ్యానించారు.



మదనపల్లి పట్టణం, కమ్మగడ్డ వీధి నందు దసరా నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసిన దుర్గా మాత విగ్రహం వద్ద టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు అక్రమ కేసుల నుంచి క్షేమంగా బయటకు రావాలని కోరుతూ మదనపల్లి మాజీ శాసనసభ్యులు, దొమ్మలపాటి రమేష్ అధ్వర్యంలో టీడీపీ ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న టీడీపీ నేతలు, కార్యకర్తలు

## నాడు ఉద్యమంలా పంటకుంటల నిర్మాణం నేడు ఆస్ఫూర్తి కానరాని వైనం

### – కాలవ సెల్ఫీ ఛాలెంజీ



రాయదుర్గం (చైతన్యరథం): వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలంగా మార్చి పంటలను రక్షించే ప్రయత్నం తన హయాంలో చిత్తశుద్ధితో చేశామని మాజీ మంత్రి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. తన 50వారాల సెల్ఫీ ఛాలెంజ్ లో భాగంగా టిడిపి హయాంలో పూలకుంట సమీపంలో నిర్మించిన పంట కుంటాలపై సోమవారం ఆయన 28వ సేల్ఫీ వీడియోను విడుదల చేశారు. పంట సంజీవని పేరుతో రాయదుర్గం నియోజకవర్గంలో రూ. 26కోట్ల ఖర్చుతో 6317 పంటకుంటలను నిర్మించామన్నారు. రైతులే సొంతంగా వాళ్ల భూముల్లో పంట కుంటలను ఏర్పాటు చేసుకొని వర్షపు నీటిని నిలువుకునే గొప్ప కార్యక్రమానికి తెలుగుదేశం ప్రభుత్వం శ్రీకారం చుట్టి, దేశంలోనే ఆదర్శంగా నిలిచా మన్నారు. రాష్ట్రంలో దాదాపుగా ఆరులక్షల పంట కుంటలను నిర్మించి నందుకు అప్పట్లో స్వయంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రశంసించారన్నారు. రైతా ంగానికి ఉపయోగపడే ఇలాంటి బృహత్తర కార్య క్రమాలను ఎందుకు చేయడం లేదని కాలవ శ్రీనివాసులు వైసీపీ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

## వైసీపీ పాలనలో గిరిజనులకు పేరుకు మాత్రమే పదవులు : ఎం. ధారునాయక్



అమరావతి (చైతన్యరథం): ఏపీలో జగనన్న పాలనలో గిరిజన ప్రజా ప్రతినిధులకు పదవులు ఆశ చూపించి గిరిజనులను నట్టేట ముంచారని ధారు నాయక్ మండిపడ్డారు. గతంలో ఉన్నటువంటి రాజ్యాంగ బద్ధమైన సంక్షేమ పథకాలను రద్దు చేయడమే కాకుండా ఈ నాలుగేళ్లలో గిరిజనులకు ఒక్క సంక్షేమ పథకం కూడా గిరిజన బిడ్డలకు ఇవ్వలేదన్నారు.యస్టీ సబ్ ప్లాన్ నిధులను యస్టీ కార్పొరేషన్ను పూర్తిగా నిర్వర్యం చేశారన్నారు. పేరుకే గొప్పలు చెప్పుకోవడం కోసమే గిరిజనులకు పదవులు ఇచ్చి వారి గొంతును నొక్కారు.పదవులు ఇచ్చారు గాని వారికి అధికారాలు ఇవ్వలేదన్నారు. రాష్ట్రములో గడిచిన నాలుగేళ్ళలో గిరిజనులపై దాడులు ఎక్కువైనాయి.దాడులు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుపోగా వారికే సపోర్ట్ చేయడం గమనార్హం.జరుగుతున్న అన్యాయలపై ప్రశ్నించిన గిరిజనులపై దాడులు చేయడం వారిపై తప్పుడు కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. టీడీపీ గుంటూరు జిల్లా యస్టీ అధ్యక్షులు యం. శ్రీను నాయక్ మాట్లాడుతూ గిరిజనులకు జాబ్ క్యాలెండర్ లేదు.బ్యాక్ లాగ్ పోస్టులు లేవు.గిరిజన స్పెషల్ డియస్సి లేదు. బాగా చదువుకున్న గిరిజన విద్యార్థులకు సరైన ఉద్యోగ అవకాశలు కల్పించడంలో విఫలమయ్యారు రాష్ట్రములో గిరిజన యువత గంజాయికి బానిస అవుతున్నారు. ఈ వైసీపీ పాలనలో గిరిజనులకు కొత్త చట్టాలను రూపాకల్పన చేయలేదన్నారు. రాష్ట్రంలో గిరిజనులకు ఇంత అన్యాయం జరుగుతుంటే ఖండించకుండా ఈ వైసీపీ గిరిజన ప్రజా ప్రతినిధులు ఏమీ చేస్తున్నారో ఎక్కడ దాక్కున్నారో నాకు అర్థం కావడంలేదన్నారు.ఏపీ లో మొత్తనికి గిరిజనులను పూర్తిగా గాలికి వదిలేశారని తన ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న రోజులలో 2024 ఎన్నికలలో గిరిజనులందరు ఏకమై ఈ వైసీపీ పాలనను గద్దె దించడానికి సిద్ధంగా ఉన్నారని యం. శ్రీను నాయక్ ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా యస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మేడా రామకృష్ణ, టౌన్ అధ్యక్షులు సి. హెచ్ రవి,సీనియర్ నాయకులు యస్.కొండలు బి.భాస్కర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# తుగ్లక్ పాలనను తరిమికొడదాం

రాష్ట్రాభివృద్ధికై జగనాసుర వధ అనివార్యం
'బాబుతో నేను' కార్యక్రమంలో వర్ల కుమార్ రాజా



**పామర్రు (చైతన్యరథం):** ఫ్యాక్షనిస్టుల చేతుల్లోకి పాలన వెళ్తే రాష్ట్రం ఎలాంటి గడ్డు పరిస్థితులు ఎదుర్కొంటుందో జగన్ పాలనలో ప్రజలంతా చవి చూస్తున్నారని తెలుగుదేశం పార్టీ పామర్రు నియోజకవర్గ ఇంఛార్జి వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా పమిడిముక్కల మండలం ముళ్ళపూడి గ్రామంలో 'బాబుతో నేను' కార్యక్రమం జరిగింది. జగన్ రెడ్డి పాలనలో ప్రజలు పడుతున్న అవస్థలపై ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు. పెంచిన ధరలు, పెరిగిన పన్నుల, జరుగుతున్న దోపిడీని వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. అప్పు లేనిదే రోజు గడవని పరిస్థితి కల్పించారు. లక్షల కోట్ల అప్పులు చేస్తున్నా కనీసం జీతాలివ్వలేని దుస్థితికి రాష్ట్రాన్ని దిగజార్చారు. తెచ్చిన అప్పులు, వస్తున్న ఆదాయం ఎటుపోతోంది. ప్రజలపై అప్పుల భారం మోపి తాను మాత్రం విలాసవంతమైన ఇళ్లు కట్టు కుంటున్నాడు. ఇలాంటి దద్దమ్మ ముఖ్యమంత్రిని మరోసారి అధికారంలోకి రానిస్తే సర్వం దోచుకుంటాడు. ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు లేక యువత రోడ్డున పడ్డారు. గంజాయి, డ్రగ్స్‌కు బానిసలవుతున్నారు. రాష్ట్రం మొత్తాన్ని నాశనం చేసిన జగన్‌రెడ్డి.. తెలుగుదేశం పార్టీని విచ్ఛిన్నం చేసేందుకు కుట్రలు చేస్తున్నాడు. రూపాయి అవినీతి నిరూపించకుండా ఏదో జరిగిపోయిందంటూ చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసి జైల్లో పెట్టారు. తాను అవినీతి బురదలో పొర్లుతూ అందరికీ ఆ బురద అంటించేందుకు ప్రయత్నించే అవినీతి ముఖ్యమంత్రిని రాష్ట్రం నుండి తరిమినపుడే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని వర్ల కుమార్ రాజా అన్నారు.



## కొమ్మాలపాటి శ్రీధర్ ఆధ్వర్యంలో సైకో పోవాలి అంటూ పత్రాల దహనం

విజయదశమి అంటేనే చెడుపై సాధించిన గెలుపు. జన హితం కోరి ఏది చేసినా ఆ దుర్గమ్మ అనుగ్రహిస్తుంది. సైకో పాలన అంతం కావడం కన్నా రాష్ట్రానికి మంచి ఏముంటుంది. అందుకే "సైకో పోవాలి" అని రాసిన పత్రాలను అచ్చంపేట మండలం పెదపాలెం గ్రామంలో మాజీ శాసనసభ్యులు కొమ్మాలపాటి శ్రీధర్ అధ్వర్యంలో పత్రాల దహనం చేపడుతున్న కార్యకర్తలు, నాయకులు

# రాష్ట్రవ్యాప్తంగా జోరుగా జగనాసుర దహనం



కందుకూరులో పత్రాలను దహనం చేస్తున్న ఇంటూరి నాగేశ్వరరావు కార్యకర్తలు



నెల్లూరులో బీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు ఆధ్వర్యంలో పత్రాలను దహనం చేస్తున్న కార్యకర్తలు




పెనమలూరులో సైకో పోవాలి పత్రాలను దహనం చేస్తున్న రాష్ట్ర తెలుగు మహిళా నేత యార్లగడ్డ సుచిత్ర



చిలకలూరిపేటలో పత్రాలను దహనం చేస్తున్న కార్యకర్తలు



జగ్గయ్యపేటలో మనం చేద్దాం జగనాసుర దహనం కార్యక్రమం చేపడుతున్న నెట్టెం రఘురామ్, శ్రీరామ్ రాజగోపాల్



గుడివాడలో కార్యకర్తలతో కలిసి పత్రాలను దహనం చేస్తున్న వెనిగండ్ల రాము



గన్నవరం నియోజకవర్గం బాపులపాడు మండలంలో పత్రాలు దహనం చేస్తున్న కార్యకర్తలు



టీడీపీ అధికార ప్రతినిధి దాసరి చంద్ర శేషు ఆధ్వర్యంలో మనం చేద్దాం జగనాసుర దహనం నిరసన కార్యక్రమం



గుంటూరులో మొహ్మద్ నసీర్ అహ్మద్ ఆధ్వర్యంలో జగనాసుర దహనం నిరసన కార్యక్రమం



గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో జగనాసుర దహనం నిరసన కార్యక్రమం



కడప జిల్లా ఖాజీపేటలో జగనాసుర దహనం కార్యక్రమంలో భాగంగా కార్యకర్తల నిరసన



దర్శిలో నిరసన వ్యక్తం చేస్తున్న కార్యకర్తలు



పత్తికొండలో ఆందోళన వ్యక్తం చేస్తున్న కార్యకర్తలు



నెల్లూరులో పత్రాలు దహనం చేస్తున్న కార్యకర్తలు



సింగనమలలో ప్లకార్డులతో ఆందోళన వ్యక్తం చేస్తున్న శ్రేణులు

# రాష్ట్రవ్యాప్తంగా జోరుగా జగనాసుర దహనం



కాకినాడలో టీడీపీ శ్రేణుల నిరసన


తిరువూరులో టీడీపీ కార్యకర్తల జగనాసుర దహనం


తంబళపల్లెలో ప్లకార్డులతో ఆందోళన వ్యక్తం చేస్తున్న కార్యకర్తలు



గుంతకల్లులో టీడీపీ కార్యకర్తల ఆందోళన


నందిగామలో టీడీపీ శ్రేణుల జగనాసుర దహనం


సత్యవేడులో ఆందోళన వ్యక్తం చేస్తున్న కార్యకర్తలు


గోపాలపురంలో మద్దిపాటి వెంకటరాజు ఆధ్వర్యంలో నిరసన



గూడూరులో కార్యకర్తలను అడ్డుకుంటున్న పోలీసులు


నిడదవోలులో ఆందోళన వ్యక్తం చేస్తున్న కార్యకర్తలు


తిరుపతిలో పత్రాలు దహనం చేస్తున్న కార్యకర్తలు


తునిలో ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న శ్రేణులు


వెంకటగిరిలో పత్రాలు దహనం చేస్తున్న కార్యకర్తలు


విజయవాడలో గద్దె అనురాధ ఆధ్వర్యంలో పత్రాల దహనం


కళ్యాణదుర్గంలో నిరసన వ్యక్తం చేస్తున్న కార్యకర్తలు


విజయవాడలో ఆందోళన వ్యక్తం చేస్తున్న బొండా ఉమా

# రాష్ట్రవ్యాప్తంగా జోరుగా జగనాసుర దహనం


రేణిగుంటలో ఆందోళన వ్యక్తం చేస్తున్న కార్యకర్తలు


మంగళగిరిలో పత్రాలు దహనం చేస్తున్న శ్రేణులు


కర్నూలులో టీజీ భరత్ ఆధ్వర్యంలో నిరసన


పొదలకూరులో నిరసన


జీడీ నెల్లూరులో రోడ్డుపై పత్రాలు దహనం చేస్తున్న కార్యకర్తలు


కైకలూరులో పత్రాల దహనం చేస్తున్న శ్రేణులు


నగిరిలో ఆందోళన వ్యక్తం చేస్తున్న కార్యకర్తలు


ఆత్మకూరులో నిరసన వ్యక్తం చేస్తున్న శ్రేణులు



చంద్రదండు ఆధ్వర్యంలో శ్రేణుల నిరసన వ్యక్తం


కుప్పంలో ఆందోళన వ్యక్తం చేస్తున్న కార్యకర్తలు


రాప్తాడులో ఆందోళన వ్యక్తం చేస్తున్న కార్యకర్తలు


ధర్మవరంలో మహిళల ఆందోళన


చిత్తూరులో ప్లకార్డులతో ఆందోళన వ్యక్తం చేస్తున్న చిత్రం


చంద్రగిరి నియోజకవర్గంలో టీడీపీ కార్యకర్తల ఆందోళన


పెనుకొండలో ఆందోళన వ్యక్తం చేస్తున్న కార్యకర్తలు

# టీమిండియా లెజెండరీ క్రికెటర్ బేడీ కన్నుమూత



న్యూఢిల్లీ (చైతన్యరథం): టీమిండియా మాజీ ఆటగాడు, లెజెండరీ క్రికెటర్ బిషన్ సింగ్ బేడీ (77) అనారోగ్యంతో సోమవారం కన్నుమూశారు. 1946, సెప్టెంబర్ 25న అమృత్ సర్‌లో జన్మించిన ఆయన.. 1967లో జాతీయ జట్టులోకి అరంగేట్రం చేశారు. అయితే 1979లో తొలి టెస్టు ఆడాడు. కొద్దికాలంలోనే దిగ్గజ స్పిన్నర్‌గా ఎదిగి టీమిండియాకు ప్రధాన బౌలర్‌గా మారాడు. మొత్తంగా 67 టెస్టులు ఆడి 266 వికెట్లను తన ఖాతాలో వేసుకున్నాడు. 10 వన్డేలు ఆడి 7 వికెట్లు తీసుకున్నాడు. 1975, 1979 వన్డే ప్రపంచకప్‌లలో టీమిండియాలో చోటు కూడా సంపాదించాడు. ఎర్రపల్లి ప్రసన్న, బీఎస్ చంద్రశేఖర్, ఎస్.వెంకట్రాఘవన్ వంటి దిగ్గజాలతో కలిసి టీమిండియా బౌలింగ్‌ను బిషన్ సింగ్ బేడీ బలంగా తయారుచేశాడు. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో 370 మ్యాచ్‌లు ఆడి 1,560 వికెట్లు పడగొట్టారు. తన ఇంటర్నేషనల్ కెరీర్‌లో 22 టెస్ట్ మ్యాచ్‌లకు కెప్టెన్‌గానూ వ్యవహరించిన బిషన్ సింగ్ బేడీ తన అధ్వర్యంలో ఎంతోమంది యువ క్రికెటర్లను తీర్చిదిద్దాడు. ఇండియా తన తొలి వన్డేలో విజయం సాధించడంలో బిషన్ సింగ్ బేడీ కీలకపాత్ర పోషించాడు. 1975 ప్రపంచకప్‌లో ఈస్ట్ ఆఫ్రికాతో జరిగిన ఈ మ్యాచ్‌లో బేడీ 12-8-6-1 గణాంకాలతో అదిరిపోయే రీతిలో ప్రదర్శన చేశాడు. 1978-79 కాలంలో ఢిల్లీ జట్టును రెండు సార్లు రంజీ ట్రోఫీ విజేతగా నిలవడంలోనూ బేడీ రాణింపు కారణమని అభిమానులు ఇప్పటికీ చెప్పుకుంటారు.

# 90-99 పరుగుల మధ్య ఎనిమిది సార్లు ఔటయిన విరాట్

## వన్డేల్లో 6, టెస్టుల్లో 2 సార్లు ఇలాంటి పరిస్థితి



న్యూఢిల్లీ (చైతన్యరథం): కింగ్' విరాట్ కోహ్లి అత్యుత్తమ ఫామ్‌తో అదరగొడుతున్నాడు. భారత్ వేదికగా జరుగుతున్న 2023 వరల్డ్ కప్ లో చెలరేగి ఆడుతున్నాడు. ప్రత్యర్థి జట్టు ఏదయినా నిలకడగా రాణిస్తూ టీమిండియా జైత్రయాత్రలో ముఖ్యపాత్ర పోషిస్తున్నాడు. ఇప్పటివరకు 5 మ్యాచ్‌లు ఆడిన కోహ్లి మొత్తం 354 పరుగులు కొట్టి టోర్నీలో టాప్ స్కోరర్‌గా కొనసాగుతున్నాయి. ఫామ్ దృష్ట్యా ప్రపంచ కప్‌లో సెంచరీలు విరాట్‌ని ఊరిస్తున్నాయి. ఈ టోర్నీలో ఇప్పటికే ఒక సెంచరీ కొట్టగా ఆదివారం రాత్రి న్యూజిలాండ్‌పై శతకం తృటిలో తప్పింది. వ్యక్తిగత స్కోరు 95 పరుగుల వద్ద విరాట్ ఔటయ్యాడు. దీంతో సెంచరీ చేజారినట్టయ్యింది. ఈ సెంచరీ చేసి ఉంటే 'క్రికెట్ గాడ్' సచిన్ టెండూల్కర్ వన్డేల్లో సాధించిన 49 సెంచరీల రికార్డును సరిసమానం చేసేవాడు. కానీ దురదృష్టవశాత్తూ అలా జరగలేదు. దీంతో విరాట్ కోహ్లి 90 నుంచి 99 పరుగుల వద్ద ఎన్నిసార్లు ఔటయ్యాడనేది ఆసక్తికరంగా మారింది. విరాట్ కోహ్లి ఇప్పటివరకు టెస్టులు, వన్డేలు, టీ-20లు అన్ని ఫార్మాట్లలో కలిపి మొత్తం 8 సార్లు 90ల్లో ఔటయ్యాడు. వన్డేల్లో 6 సార్లు, టెస్టుల్లో 2 సార్లు 90 నుంచి 99 పరుగుల వద్ద కోహ్లి ఔటయ్యాడని గణాంకాలు చెబుతున్నాయి. మూడు ఫార్మాట్లలో కలిపి కోహ్లి ఇప్పటి 78 సెంచరీలు కొట్టిగా 90ల్లో ఔటయిన 8 సందర్భాలు కూడా సెంచరీలుగా మలచివుంటే కోహ్లి ఇప్పటికి 86 సెంచరీలు పూర్తి చేసుకొని ఉండేవాడు. ఇక న్యూజిలాండ్‌పై సెంచరీని పక్కనపెడితే న్యూజిలాండ్‌పై కోహ్లి అద్భుతంగా రాణించాడు. తన అత్యుత్తమ ఇన్నింగ్స్‌లలో ఒకటిగా నిలుస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు.

# ముంబైలో భారీ అగ్ని ప్రమాదం



ముంబై (చైతన్యరథం): ముంబైలోని కండివాలిలో ఒక బహుళ అంతస్తుల భవనంలో సోమవారం అగ్ని ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. కండివాలి వెస్ట్‌లోని మహావీర్ నగర్ ప్రాంతంలోని పవన్ ధామ్ వీణా సంతూర్ భవనం వద్ద సోమవారం మధ్యాహ్నం 12.30 గంటలకు ఈ ఘటన జరిగినట్లుగా గుర్తించారు. ఈ ఘటనలో ఇద్దరు వ్యక్తులు మరణించగా మరో ముగ్గురు వ్యక్తులు గాయాలతో బయటపడ్డారు. వారిని శతాబ్ది ఆసుపత్రికి తరలించారు. మరణించిన వారు జోసు జెమ్స్ రాబర్ట్ (8), గ్లోరీ వాల్పాటి (43) గా గుర్తించారు. ఎలక్ట్రిక్ వైరింగ్, ఎలక్ట్రిక్ ఇన్‌స్టాలేషన్‌లకే మంటలు పరిమితమవ్వటంతో భారి ప్రమాదమే తప్పింది. మంటలను అగ్నిమాపక సిబ్బంది అదుపులోకి తీసుకురావటంతో చుట్టు ప్రక్కల వారు ఊపిరి పీల్చుకున్నారు. ఈ ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

వాఘ్ బక్రీ గ్రూప్ యజమాని, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పరాగ్ దేశాయ్ కన్నుమూశారు. ఆయన వయస్సు 49 ఏళ్లు. ఆయన మృతి వార్తను కంపెనీ ఒక ప్రకటనలో తెలియజేసింది. గత వారం మార్నింగ్ వాక్ నుండి తిరిగి వస్తుండగా వీధి కుక్కల దాడిలో జారిపడటంతో బ్రెయిన్ హెమరేజ్‌కు గరయ్యారు.చికిత్స పొందుతూ కన్నుమూశారు.

# పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండం..

## తుపానుగా మారి... 25 సాయంత్రం బంగ్లాదేశ్‌లో తీరం దాటే అవకాశం



న్యూఢిల్లీ: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం మరింత బలపడి తీవ్ర వాయుగుండంగా మారింది. ప్రస్తుతం పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో కేంద్రీకృతమై ఉన్న ఈ తీవ్ర వాయుగుండం మరింత శక్తిని పుంజుకుని తుపానుగా మారే అవకాశం ఉందని భారత వాతావరణ సంస్థ (ఐఎండీ) వెల్లడించింది. సోమవారం సాయంత్రానికి తుపానుగా మారి... ఉత్తర వాయవ్య దిశలో బంగ్లాదేశ్ తీరం వైపు పయనిస్తుందని తెలిపింది. ఈ నెల 25 సాయంత్రం బంగ్లాదేశ్ తీరంలో ఖేపుపారా-చిట్టగాంగ్ ప్రాంతాల మధ్య తీరం దాటే అవకాశముందని ఐఎండీ వివరించింది. కాగా కోస్తాంధ్రలో రెండు మూడు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశముందని వెల్లడించింది.

# అఖిలేష్ కాబోయే ప్రధాని అంటూ సంచలన పోస్టర్లు

లక్నో: సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్ భావి ప్రధాని అంటూ లక్నోలో పోస్టర్లు వెలిసాయి. పార్టీ కార్యాలయం వెలుపల కార్యకర్తలు ఏర్పాటు చేసిన ఈ పోస్టర్లు అందర్నీ ఆకర్షిస్తున్నాయి. అఖిలేష్‌పై ఉన్న ప్రేమ, ఆదరణను కార్యకర్తలు ఈ రూపంలో చాటుకుంటున్నారని ఎస్‌పీ ప్రతినిధి ఫఖ్రుల్ హసన్ చాంద్ వివరణ ఇచ్చారు."జూలై 1న అఖిలేష్ పుట్టినరోజు. అయితే ఆయన బర్త్‌డేను కార్యకర్తలు పలుసార్లు చేసుకుంటూ ఉంటారు. అఖిలేష్‌పై కార్యకర్తలకు ఉన్న ప్రేమ, అభిమానం అలాంటిది. ఇవాళ అఖిలేష్ పుట్టినరోజును కొందరు కార్యకర్తలు జరుపుకొంటున్నారు" అని హసన్ చాంద్ తెలిపారు. అఖిలేష్ ఈ దేశ ప్రధానిగా సేవలందించాలని కార్యకర్తలు ప్రార్థనలు చేస్తున్నట్టు చెప్పారు. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీపై పోరాటానికి ఏర్పాటు చేసిన విపక్ష కూటమి 'ఇండియా' (I.N.D.I.A.)లో అఖిలేష్ పార్టీ (ఎస్‌పీ) భాగస్వామిగా ఉంది. 28 పార్టీలతో 'ఇండియా' కూటమి ఇటీవల ఏర్పడింది. అయితే, ఈ కూటమి ప్రధానమంత్రి అభ్యర్థి ఎవరనేది ఇంతవరకూ ప్రకటించలేదు. అఖిలేష్ యాదవ్ భావి ప్రధాని కావాలంటూ సమాజ్‌వాదీ పార్టీ కార్యకర్తలు పోస్టర్లు ఏర్పాటు చేయడంపై బీజేపీ నేత, యూపీ మంత్రి దేనేష్ అజాద్ అన్సార్ నిశిత విమర్శ చేశారు. కలలను ఎవరూ అడ్డుకోలేరని చెప్పారు. ఎవరైనా కలలు కొనచ్చని, అయితే, తమ సామర్థ్యాన్ని బట్టి కలలు కనాలని అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సారథ్యంలో దేశం అభివృద్ధి పథంలో దూసుకువెళ్తోందని, దేశ ప్రజలు మోదీని బలంగా విశ్వసిస్తున్నారని చెప్పారు. మోదీని మూడోసారి కూడా ప్రధానిగా ప్రజలు ఎన్నుకోవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.




# కశ్మీర్‌లో టెర్రరిజం కొనఊపిరితో ఉంది: మనోజ్ సిన్హా

శ్రీనగర్: జమ్మూకశ్మీర్‌లో భద్రతా పరిస్థితి మెరుగుపడిందని, ఈ ప్రాంతంలో టెర్రరిజం కొన ఊపిరితో ఉందని లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా తెలిపారు. కుప్వారా జిల్లాలోని మాతా భద్రకాళి ఆలయంలో సోమవారంనాడు జరిగిన మహానవమి వేడుకల్లో ఎల్జీ పాల్గొన్నారు. జమ్మూలోని పలు ప్రాంతాల నుంచి కశ్మీర్ పండిట్లు ఈ వేడుకలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా సిన్హా మాట్లాడుతూ, జమ్మూకశ్మీర్‌లో గతంలో కంటే భద్రతా పరిస్థితిలు మెరుగుపడ్డాయని చెప్పారు. టెర్రరిజం కొనఊపిరితో ఉందనే విషయం తాను చెప్పగలనన్నారు.

# హిజాబ్‌పై కర్ణాటక ప్రభుత్వం సంచలన నిర్ణయం



బెంగళూర్: కర్ణాటకలో బీజేపీ అధికారంలో ఉన్నప్పుడు.. గతేడాది రాష్ట్రంలో హిజాబ్ వివాదం చెలరేగిన విషయం తెలిసిందే. విద్యార్థుల మధ్య మతపరమైన విభేదాలు చెలరేగి, రాష్ట్రమంతా అల్లర్లు జరుగుతుంటే.. అప్పటి ప్రభుత్వం చోద్యం చూస్తూ మౌనంగా ఉండిపోయిందే తప్ప, వివాదాలను తగ్గించే ప్రయత్నాలు చేయలేదు. ఆ సమయంలో బీజేపీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు వచ్చాయి. సనాతన ధర్మం, హిందుత్వం గురించి మాట్లాడే బీజేపీ.. హిజాబ్ విషయంలో మతపరమైన భావాల్ని అణిచివేస్తోందంటూ ప్రతిపక్షాలతో పాటు ప్రజలు సైతం తీవ్రస్థాయిలో విజృంభించారు. ఇప్పుడు ఈ వివాదాస్పద అంశంపై కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం తాజాగా ఓ సంచలన నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం రాష్ట్రంలో పోటీ పరీక్షలు జరుగుతుండగా.. ముస్లిం విద్యార్థినులు హిజాబ్ ధరించి పాఠశాలలకు హాజరు కావొచ్చని అనుమతించింది. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈమేరకు నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశం అనంతరం.. రాష్ట్రంలోని ముస్లిం బాలికలు అన్ని పరీక్షలకు హిజాబ్‌తో హాజరు కావడానికి అనుమతి ఇస్తున్నామని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి ఎంసీ సుధాకర్ ప్రకటించారు. కేవలం పాఠశాల, కళాశాల పరీక్షల్లో మాత్రమే కాదు.. అన్ని పోటీ పరీక్షల్లోనూ విద్యార్థినులను హిజాబ్ ధరించి పరీక్షకు అనుమతించినట్లు ఆయన తెలిపారు.మహిళలు హిజాబ్ ధరించి నీట్ పరీక్షకు హాజరు కావడానికి కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే అనుమతి ఇచ్చింది. కాబట్టి.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఏ విధంగానూ తప్పు కాదని మంత్రి సుధాకర్ చెప్పుకొచ్చారు. ప్రజలు తమకు నచ్చిన దుస్తులను ధరించడానికి స్వేచ్ఛ ఉంటుందని చెప్పారు. మనది సెక్యులర్ దేశమని, ప్రజలు తమకు నచ్చిన దుస్తులను ధరించే హక్కు ఈ దేశంలో ఉందని నొక్కి చెప్పారు. అయితే.. హిజాబ్ ధరించిన విద్యార్థినులు పరీక్ష కేంద్రానికి కనీసం ఒక గంట ముందుగా రావాలని ఆయన సూచించారు. పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించే ముందు.. హిజాబ్ ధరించిన విద్యార్థినులను క్షుణ్ణంగా తనిఖీ చేయబడుతుందని పేర్కొన్నారు. మరోవైపు.. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై హిందూ సంస్థలు నిరసన తెలిపాయి. బెదిరింపులకు కూడా పాల్పడ్డాయి. ఈ బెదిరింపులపై మంత్రి సుధాకర్ స్పందిస్తూ.. ఈ వ్యక్తుల లాజిక్ తనకు అర్థం కావడం లేదన్నారు. ఇతరుల హక్కుల్ని ఉల్లంఘించే ఎవరికీ ఉండదని, ఇది సెక్యులర్ దేశమని అన్నారు. కాగా.. 2022 జనవరిలో ఓ ఉన్నత ప్రభుత్వ పాఠశాలలో ముస్లిం విద్యార్థినులు హిజాబ్ ధరించి తరగతులకు హాజరు కావడంతో, ఈ వివాదం చెలరేగింది. ఈ వ్యవహారం సుప్రీంకోర్టు దాకా వెళ్లింది. ఇప్పుడు దీనికి ఫుల్ స్టాప్ పెడుతూ.. హిజాబ్ ధరించవచ్చని కాంగ్రెస్ ప్రభుత్వం అనుమతి ఇచ్చింది.

